18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు ప్రత్యేక క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు

స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో సమావేశమైన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

మిగిలిన-2లో



నేటి దినపత్రిక

సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

గురువారం
06-3-2025
పేజీలు 14

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం

ప్రభుత్వ భూమికి నిర్వాసితుల పట్టాతో.. రిజిస్ట్రేషన్‌లా..?

- నకిలీ ఆర్ నెంబర్ పట్టాలతో ముమ్మరంగా రిజిస్ట్రేషన్లు
- నకిలీ పత్రాలను సృష్టికర్తలు ఎవరు ?
- కళ్ళు మూసుకుని రిజిస్ట్రేషన్లు చేస్తున్న రిజిస్టర్

గాజువాక , మార్చి 5, మేజర్ న్యూస్

విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిర్వాసితులు భూములు దారా దత్తం చేసి అటు ఉద్యోగాలు రాక, పట్టాలు పొందలేక ఏళ్ల తరబడి స్టీల్ ప్లాంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్ డి సి) కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ నిర్వాసితులకు దక్కవలసిన ఆర్ నెంబర్ పట్టాలు దక్కకపోగా కొంతమంది కేటుగాళ్లు మాయాజాలంతో నిర్వాసితులు కాని వారికి ప్రభుత్వ భూమికి ఆర్ నెంబర్ పట్టాలు ఇప్పిస్తూ వాటి ద్వారా పెదగంట్యాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భారీగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి కొంతమంది మధ్య వర్తుల ద్వారా సీనియర్ అసిస్టెంట్ ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా చేస్తున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. ప్రభుత్వ స్థలాలకు స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల పట్టా సృష్టించి మరి రిజిస్ట్రేషన్ చేస్తున్నారా అని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మధ్యవర్తులు, పత్రాల సృష్టికర్తలు చెప్పిన మాటలను గుడ్డిగా నమ్మి పెదగంట్యాడ సబ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరుగుతున్నాయి అంటే వారి ఆదాయం ఎంత ఉండొచ్చు ఇట్టే అర్థమవుతుంది. ఒక్కొక్క ఫైలుకు ఒక్కొక్క రేటును మధ్యవర్తులతో మాట్లాడుకుంటూ పెదగంట్యాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్

మిగిలింది-2లో

బ్లూఫ్లాగ్ పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టాలి

రుషికొండ బీచ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా సమష్టి కృషి చేయాలి

బీచ్ సందర్శనలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, మార్చి 5, మేజర్ న్యూస్

బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ జరిగేలా రుషికొండ బీచ్ లో యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సమష్టి కృషి చేసి బీచ్ కు పూర్వ వైభవం తీసుకురావాలని, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా, సంఖ్య పెరిగేలా తగిన ప్రణాళికలతో పనులు చేయాలని సూచించారు. పర్యాటకులకు అనుకూలించే విధంగా అన్ని రకాల చర్యలు

..మిగతా 2లో

పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించండి

జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, మార్చి 5, మేజర్ న్యూస్

నగర పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్, జిల్లా విశాఖ కలెక్టర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో భాగంగా జోన్ 2 పరిధిలో జోడుగుళ్ళ పాలెం నుండి నుండి గీతం కాలేజీ ,ఋషికొండ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోడుగుళ్ళ పాలెం నుండి ఋషికొండ వెళ్లే మార్గంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలని, రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని, కేబుల్ వైర్ల కొరకు తీసిన గోతులను పూడ్చేందుకు కొంతకాలం పట్టినట్లయితే ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సెంటర్ మీడియన్ లలో ఒరిగిన గ్రిల్స్ నకు మరమ్మత్తులు చేపట్టి వాటిని సరిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కూడళ్ళ లో పలునాయకుల విగ్రహాలకు ఉన్న ముసుగులను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ హైలాండ్లలో , ప్రధాన జంక్షన్ లలో ఉన్న మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, సెంటర్ మీడియన్ లలో ఎండిపోయిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అలాగే మొక్కలను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయాలని డిడిహెచ్ దామోదర రావుకు ఆదేశించారు. నగర పరిశుభ్రత,

..మిగతా 2లో

సీఎం, కేంద్రమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, మార్చి 5, మేజర్ న్యూస్ :

ఈ నెల 5, 6వ తేదీల్లో జిల్లాలో జరగబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 5వ తేదీ రాత్రికి ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నగరానికి చేరుకుంటారని, మరుసటి రోజు 6వ తేదీన గీతం యూనివర్శిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని కావున సంబంధిత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు సెక్యూరిటీ పరమైన అంశాల్లో పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ప్రయాణించే దారిలో రోడ్లపై బ్యానర్లు, విద్యుత్ తీగలు, పోస్టర్లు తొలగించాలని జీవీఎంసీ విద్యుత్ శాఖ అధికారులను

మిగిలింది-2లో

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పిఎం విశ్వకర్మ పథకానికి ప్రాధాన్యత ఇవ్వండి - జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విజయనగరం బ్యూరో, మార్చి 05 , మేజర్ న్యూస్ :

విరివిగా రుణాలను మంజూరు చేయడం ద్వారా జిల్లా అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా పిఎం విశ్వకర్మ యోజనకు ప్రాధాన్యత ఇచ్చి రుణాలను మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందువల్ల వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి, వీలైనంత త్వరగా మంజూరు చేయాలని సూచించారు. స్వయంశక్తి సంఘాలకు రుణాల మంజూరు, ఇతర ప్రభుత్వ పథకాల అమలుపై సెర్ప్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం బ్యాంకర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి వచ్చిన అన్ని ధరఖాస్తులను ఆమోదించి, వెంటనే గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా ముద్ర రుణాలను విరివిగా మంజూరు చేసి ఉపాధి కల్పించాలని సూచించారు.

స్టాండప్ ఇండియా పథకం క్రింద

..మిగతా 2లో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం ఏర్పాట్లు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, మార్చి 4, మేజర్ న్యూస్ :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం, జిల్లా, మండల స్థాయిలో ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై

..మిగతా 2లో

మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టాలి

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైమ్, మార్చి 5, మేజర్ న్యూస్:

జిల్లా కేంద్రంలో మార్చి 8న చేపట్టే మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 5న ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మహిళా పోలీసు స్టేషన్ను సందర్శించి, పోలీసు స్టేషను ప్రాంగణం,

..మిగతా 2లో

అంగన్వాడీ భవనాలన్నిటికి
మౌలిక సదుపాయాలు ఉండాలి
:జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విజయనగరం బ్యూరో, మార్చి5 , మేజర్ న్యూస్ :

జిల్లాలో ఉన్నటువంటి అన్ని అంగన్వాడీ భవనాల్లో మౌలిక వసతులు తప్పక ఉండాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉండి టాయిలెట్ లేని , అదే విధంగా విద్యుత్ సరఫరా లేని భవనాల ఖచ్చితమైన జాబితాను వెంటనే అందించాలని ఆదేశించారు. వాటికి వెంటనే విద్యుత్, టాయిలెట్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలనీ విద్యుత్ , విద్యా శాఖల అధికారులకు ఆదేశించారు. బుధవారం కలేక్టరేర్ ఆడిటోరియం లో ఐ.సి.డి.ఎస్ శాఖ అధికారులతో బరువు తక్కువ ఉన్న పిల్లలు, బరువుకు తగ్గ ఎత్తు లేని వారి వివరాల పై, టీనేజ్ ప్రేగ్నన్సి తదితర అంశాల పై కలెక్టర్ సమీక్షించారు. ప్రతి నెల బరువులను నమోదు చేసేటప్పుడు ఖచ్చితమైన బరువులను నమోదు చేయాలనీ, అంచనాలను బట్టి వేయరాదని తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని సూపర్వైజర్ తనిఖీ చేసి అంగన్వాడీ కార్యకర్త, ఆయా, ఆశ, ఏ.ఎన్.ఎం లను దగ్గర పెట్టుకొని ఖచ్చితమైన బరువులను, ఎత్తులను నమోదు చేయాలనీ , అందరి రిజిస్టర్లలో ఒకే సమాచారం ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం 15 రోజుల్లో పూర్తి కావాలని, ఆ తర్వాత తప్పులు కనపడితే సంబంధిత కార్యకర్త, సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో ఐ.సి.డి.ఎస్ ఇంచార్జ్ పి.డి ప్రసన్న , డి.ఎం హెచ్ ఓ డా.జీవన రాణి, విద్యుత్ శాఖ ఎస్.ఈ లక్ష్మణ రావు, డి .పి.ఓ వెంకటేశ్వర రావు, సీడీపీఓ లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు
ప్రత్యేక క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు
స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో సమావేశమైన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

నర్సీపట్నం, మార్చి 5, మేజర్ న్యూస్:

శాసనసభ స్పీకర్ చాంబర్‌లో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎండి గిరీషా స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో సమావేశమయ్యారు.

18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు ప్రత్యేక క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు

బడ్జెట్ సమావేశాల సందర్భంగా మార్చి 18, 19, 20 తేదీల్లో శాసనసభ్యుల కోసం క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో పాత సంప్రదాయాన్ని పునరుద్ధరించనున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ పోటీలు రాజకీయ ఒత్తిడిని తగ్గించడంతో పాటు సభ్యుల్లో స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడతాయన్నారు. పురుష ఎమ్మెల్యేల కోసం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు, మహిళా ఎమ్మెల్యేల కోసం బ్యాడ్మింటన్, త్రో బాల్, టెన్నీ కాయిట్, టగ్ ఆఫ్ వార్, వంద మీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను ప్రవేశపెట్టనున్నారు. అలాగే, పాటలు, నాటకాలు, స్కిట్లు, నృత్యం, సోలో అభినయం వంటి సాంస్కృతిక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. మార్చి 20న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరుగుతుందని తెలిపారు ఈ పోటీలు ఉత్సాహభరితంగా సాగాలని, ప్రతి ఒక్క ఎమ్మెల్యే ప్రోత్సాహంగా పాల్గొనాలని గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ కార్యక్రమాల ముగింపు సందర్భంగా మార్చి 20న రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో విప్ గణబాబు,శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు , ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్లూఫ్లాగ్ పునరుద్ధరణకు
యుద్ధప్రాతిపదిక
చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ నుంచి)

చేపట్టాలన్నారు. రుషికొండ బీచ్ కు ఇటీవల బ్లూఫ్లాగ్ రద్దైన క్రమంలో బుధవారం ఆయన రుషికొండ బీచ్ ను సందర్శించారు. పరిశసరాల్లో కలియతిరిగిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. పర్యాటకుల వాహనాల పార్కింగ్, కూర్చొని సేదతీరేందుకు ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలించారు. పరిశుభ్రతా చర్యలను చూశారు. దుకాణాల సముదాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రీనరీ తదితర అంశాలను పరిశీలించిన ఆయన అధికారులకు వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులను సమకూర్చాలని, ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చూడాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగైన చర్యలు చేపట్టాలని, దుకాణాల సముదాయాల నిర్వహణ, ఆహార పదార్థాల తయారీ, ధరల నియంత్రణ తదితర అంశాలపై పూర్తి పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. పర్యాటక శాఖ అధికారులు మిగిలిన శాఖల అధికారులతో సమన్వయం వహించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యటనలో ఆయన వెంట టూరిజం శాఖ ఇన్చార్జి ఆర్డీ జగదీశ్, టూరిజం అధికారి దాస్, వీఎంఆర్డీఏ, టూరిజం, పోలీస్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

పారిశుద్ధ్య పనుల నిర్వహణను
నిత్యం పర్యవేక్షించండి

(మొదటి పేజీ నుంచి)

సుందరీకరణ దృష్ట్యా పారిశుధ్య పనుల నిర్వహణలో నిరంతరం పర్యవేక్షించాలని, ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ , తరలింపు ,తడి వ్యర్థాలనుండి ఎరువు తయారీ వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక దృష్టిని సారించాలని తద్వారా బహిరంగ ప్రదేశాలు, రోడ్లు నిత్యం పరిశుభ్రత కలిగి ఉంటాయని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ శివప్రసాద్ రాజు, 2,3,4 జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ఏసిపి తిరుపతిరావు ,ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ నుంచి)

ఇప్పటివరకు చేసిన మంజూరుపట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ, యూనిట్ల సంఖ్యను మరింత పెంచాలని కోరారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో భాగంగా రుణం కోసం వచ్చే ప్రతీ ధరఖాస్తును ఆమోదించి మంజూరు చేయాలని అన్నారు. ఈ పథకం అమలును జిల్లాలో వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నాలుగు పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని, ఈ మేరకు బ్యాంకర్లు కూడా తమవంతు సహకారాన్ని అందించాలని కలెక్టర్ కోరారు. వర్క్‌షాప్‌లో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఎల్‌డిఎం వివి రమణమూర్తి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఈఓ ఉమామహేశ్వర్రావు, ఎస్‌బిఐ ఇతర బ్యాంకుల ఉన్నతాధికారులు, డిఆర్‌డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి
నిర్వాసితుల పట్టాతో
రిజిస్ట్రేషన్‌లా..?

(మొదటి పేజీ నుంచి)

జరుగుతున్నాయి అంటే ఇక్కడ అవినీతి ఏ విధంగా జరుగుతుందో విజిలెన్స్ ఉన్నతాధికారులు తెలుసుకోవలసిన విషయం. చెప్పేవి శ్రీరంగనీతులు చేసేవి దుమ్మర గుడిసెలు అనే సామెత ప్రకారంగా నేనే పాపము చేయలేదు నేనే రిజిస్ట్రేషన్ చేయలేదని సబ్ రిజిస్టర్ మాట మారుస్తున్నప్పటికీ గత కొన్ని నెలలుగా ఎనీవే రిజిస్ట్రేషన్లు, రిజిస్ట్రేషన్లు రద్దు ఎక్కువగానే జరుగుతున్నట్లు ప్రజల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు రిజిస్టర్ రద్దు వ్యవహారం పై విజిలెన్స్, ఏసీబీ, ఉన్నతాధికారులు దృష్టి సారించి లోతుగా దర్యాప్తు చేస్తే ఇక్కడ జరిగే బాగోతం అంతా బయటపడే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఉన్నతాధికారుల తనిఖీలు అంతంత మాత్రమే ఉండడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుందని మధ్యవర్తులు చెప్పేదే వేదంగా అధికారులు ప్రవర్తిస్తున్నారని కార్యాలయం కు వచ్చిన వారు చెప్పుతున్నారు.అనధికార వ్యక్తులు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లోపలకు ప్రవేశించి అక్కడ పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సహాయంతో అధికారులను మభ్యపెట్టి ఇటువంటి నకిలీ పత్రాలతో ప్రభుత్వ భూములకు సర్వే నంబర్లు మారుస్తూ రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని అక్కడకు రిజిస్ట్రేషన్ కు వస్తున్న ప్రజలే చెప్పుకుంటున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికార,ప్రైవేటు వ్యక్తులు ప్రవేశించరాదని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ ఈ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోనే ప్రైవేటు వ్యక్తులు తిష్ట వేసుకొని తమ పనులను ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ చేత చేయించుకోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా పెదగంట్యాడ సబ్ రిజిస్టర్ కార్యాలయం పై విజిలెన్స్,ఏసీబీ అధికారులు, జిల్లా రిజిస్టర్ దృష్టి సారించి లోతుగా దర్యాప్తు చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

సీఎం, కేంద్రమంత్రి పర్యటనకు
పటిష్ట ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ నుంచి)

ఆదేశించారు. విశాఖ ఎయిర్ పోర్టు వద్ద స్వాగతం, వీడ్కోలుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ చేసుకోవాలని విశాఖపట్టణం ఆర్డీవోకు సూచించారు. ఆయా శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో డీసీపీ అజిత, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్...

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాత్రి 9.30 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి 11.45కి విశాఖపట్టణం అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా నగరంలోని ఎన్టీఆర్ భవన్ కు చేరుకొని రాత్రికి అక్కడే బస చేస్తారు. 6వ తేదీ గురువారం ఉదయం 10.15 గంటలకు ఎన్టీఆర్ భవన్ వద్ద బయలుదేరి గీతం యూనివర్శిటీకి 10.30కి చేరుకుంటారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు అక్కడ జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారు. అనంతరం అక్కడ నుంచి నేరుగా విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకుంటారు. తర్వాత ఢిల్లీ వెళతారు.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పర్యటన ఇలా...

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం రాత్రి 8.30 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకుంటారు. రాత్రికి స్థానిక నోవోటెల్ హోటళ్లో బస చేస్తారు. గురువారం ఉదయం గీతం యూనివర్శిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత బడ్జెట్ అంశాలపై నోవాటెల్ హోటళ్లో మధ్యాహ్నం నిర్వహించే సదస్సులో కీలకమైన అధికారులు, పారిశ్రామిక వేత్తలు, నిపుణులతో భేటీ అవుతారు. బడ్జెట్ కు సంబంధించిన వివిధ అంశాలపై చర్చిస్తారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జరిగే కాన్ఫరెన్స్లో పాల్గొంటారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ
కోసం ఏర్పాట్లు చేపట్టాలి
జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

(మొదటి పేజీ నుంచి)

సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వీడియో కాన్ఫరన్స్ ద్వారా ఎంపిడిఓ లు, మునిసిపల్ కమీషనర్లు, సి.డి .పి.ఓ.లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతం చెయ్యాలన్నారు. అదే రోజున మహిళల భద్రత కోసం మహిళా శక్తి యాప్ ను మరియు ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో స్త్రీలు మరియు పిల్లల విభాగాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో కార్యక్రమం జరిగే ప్రదేశాలలో శక్తి యాప్ లోగో ఏర్పాటు చెయ్యాలని యాప్ గురించి మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎమ్. దేవ ప్రసాద్ ను ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా జిల్లా, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమనికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాల న్నారు. ఈ కార్యక్రమం లో మహిళలకు హెల్త్ చెకప్ చేయాలని, మెడికల్ క్యాంపులు పెట్టాలని, న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి మండలం మరియు యలమంచలి, నర్సీపట్నం మున్సిపాలిటీ లలో ఈ కార్యక్రమన్ని నిర్వహించలని తెలిపారు. ప్రతి మండలా నికి ఒక స్వయం సహాయక బృందం సభ్యులకు సన్మానం చెయ్యాలని, జిల్లా స్థాయిలో వివిధ రంగాల్లో విజయవంతమైన మహిళలను సన్మానించాలన్నారు. మహిళా అధికారులు కూడా హాజరుకావాలని, ఈ కార్యక్రమం కోసం మినిట్ టు మినిట్ తయారు చేయాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు ఇవ్వాలని, పీఎంఈజిపి, ఎంఎస్ఎంఈ రుణాలు, పీఎం విశ్వకర్మ, ముద్ర లోన్స్ మంజూరు చేయాలని, ప్రతి పథకం కింద ఆయా బ్యాంకుల పరిధిలో మహిళలకు రుణాలు ఇవ్వాలని, ప్రతి బ్యాంకు కూడా రుణాలు మంజూరు చేయాలని, మంజూరైన రుణాలనుఅంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా లబ్ధిదారులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా అదనపు ఎస్పీ ఎమ్. దేవా ప్రసాద్, ఐసిడిఎస్ పిడి కె అనంత లక్ష్మి , డిఆర్డిఏ పి.డి. శాచిదేవి, డిఎంహెచ్ఓ డా. పి రవి కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగ రాజారావు, మెప్మా పిడి ఎన్ సరోజినీ , ఎస్పీ , బి సి కార్పొరేషన్ ఇ డి లు పెంటోజీ రావు, కె. పద్మ, ఎంపిడిఓ లు, సి.డి.పి.ఓ.లు మునిసిపల్ కమీషనర్లు, ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టాలి

(మొదటి పేజీ నుంచి)

గదులను, మహిళా దినోత్సవ ముగింపు వేడుక ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – అంతర్జాతీయ మహిళా దినోత్సవంను మార్చి 8న ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ ఆదేశాల మేరకు మార్చి 1 నుండి 7 వరకు మహిళా సాధికారత వారోత్సవాలను జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులకు లింగ వివక్షతపై చిత్ర లేఖనం పోటీలను మార్చి 5న నిర్వహించామన్నారు. జిల్లా కేంద్రంలోని మహిళా పోలీసు స్టేషను వద్ద మార్చి 8న నిర్వహించనున్న మహిళా దినోత్సవ ర్యాలీలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ముగింపు వేడుకల్లో వక్తృత్వ, వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు సర్టిఫికేట్స్, బహుమతులను ప్రధానం చేయనున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అనంతరం, మహిళా పోలీసు స్టేషనులో సిబ్బంది ఎవరు, ఎప్పటి నుండి పని చేస్తున్నది, వారు నిర్వర్తించే విధుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళా పోలీసు స్టేషనులో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగు సిబ్బంది పని తీరును, భార్య భర్తల వివాదాల్లో కౌన్సిలింగు నిర్వహిస్తున్న తీరును జిల్లా ఎస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే మహిళలు చిన్న పిల్లలతో వేచి ఉండేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిని, మహిళలకు ఇబ్బంది కలగకుండా పోలీసు స్టేషనుల్లో అందుతున్న సౌకర్యాలు, వసతులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. మరింత మెరుగ్గా పోలీసు స్టేషన్ ప్రాంగణాన్ని గ్రీనరీతో, ఆహ్లాదకరంగా మార్చాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, మహిళా పిఎస్ ఇన్స్పెక్టరు ఈ.నర్సింహమూర్తి, ఎస్సీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్ఐ నర్సింగరావు , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

జాతీయ ఎలక్ట్రికల్ లైన్మెన్ దినోత్సవం

పరవాడ ,మార్చి5, మేజర్ న్యూస్:

జాతీయ ఎలక్ట్రికల్ లైన్మెన్ దినోత్సవం సందర్భంగా కశింకోట డివిజన్ లో పనిచేస్తున్న లైన్మెన్ ఎంప్లాయిస్ అందరికీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఇంజనీర్ జె. ప్రసాద్ డిప్యూటీ ప్రాజెక్ట్స్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి లైన్మెన్ సోదరులందరికీ అంతర్జాతీయ లైన్మెన్ దినోత్సవ సందర్భంగా లైన్ మాన్ లను శాలువలతో సత్కరించి షీల్డ్ ని బహుకరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముందుగా గతంలో మృతి చెందిన లైన్మెన్ లకు మౌనం పాటిస్తూ అనంతరం కార్యక్రమం ప్రారంభించారు. భద్రతా ప్రమాణాలను వివరిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని అతిథులందరూ ఉద్యోగులను కోరారు.ఈ కార్యక్రమంలో డి.పి.లు, ఎఈ, ఎస్ఐ లు పాల్గొన్నారు.

పేదల ఇంటిస్థలాల క్రమబద్ధీకరణ
వేగవంతం చేయాలి
ప్రజల నుండి పిర్యాదులు రాకుండా రెవిన్యూ సేవలు అందించాలి
జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 5, మేజర్ న్యూస్

: ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న ఇంటిస్థలాల క్రమబద్ధీకరణ పథకాన్ని అర్హులైన వారందరికీ అమలు చేయాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో తహశీల్దార్లు, మండల కేంద్ర డిప్యూటీ తహశీల్దార్లతో పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, అర్జీల పరిష్కారం, గ్రామసభలు, వెబ్ ల్యాండు, ఇళ్ల స్థలాల రీ–వెరిఫికేషను, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రికార్డు రూంల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల వారీగా తహశీల్దార్లు, మండల కేంద్ర డిప్యూటీ తహశీల్దార్లను వారు నిర్వహిస్తున్న విధులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ కార్యాలయంనకు వచ్చే ధరఖాస్తులు, అర్జీలు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు ప్రజల నుండి పిర్యాదులు రాకుండా పనిచేయాలని, మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, మండల కార్యాలయాల నిర్వహణలో డిప్యూటీ తహశీల్దారులది కీలకభాధ్యతఅని, వారు బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం గూర్చి ప్రజలకు తెలియజేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని, అర్హులైన వారందరూ ఈ పథకానికి ధరఖాస్తుచేసుకొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో తేది.15.10.2019 నాటికి ఇళ్లు కట్టుకొని, ప్రస్తుతం నివాసముంటూ, ఇంటికి సంబంధించిన ఆధార పత్రాలు కలిగి, ఎక్కడా ఇళ్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. 150గజాల లోపు స్థలంలో ఇళ్లు కట్టుకున్న పేదవారికి ఉచితంగా గాను, అంతకంటే ఎక్కువ స్థలం కలిగిన వారికి ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రుసుము వసూలు చేసి క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నిబంధనల మేరకు అర్హులైన లబ్దిదారులకు మాత్రమే అందించాలని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలనుండి ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నదని, దానిద్వారా పిర్యాదులు వస్తే విచారణ అనంతరం సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి మాట్లాడుతూ రీ–సర్వే, గ్రామసభలలో వచ్చిన అర్జీలనన్నింటిని రెండు రోజులలో పరిష్కారం చేయాలని తెలిపారు. వెబ్ లాండులో మార్పులు కోసం వచ్చే ప్రతిపాదనలు సర్వేనంబరు, సబ్ డివిజను పూర్తి వివరాలతో పంపించాలన్నారు. వివాదాస్పద భూములు వివరాలు నమోదుచేయునపుడు మొత్తం సర్వేనంబరు కాకుండా సంబంధిత భాగం వివరాలు మాత్రమే నమోదుచేయాలన్నారు. ఇండ్ల స్థలాల రీ–వెరిఫికేషను, షెడ్యూలు కులాలవారికి పరిహారం చెల్లింపు, కోర్టు కేసులకు సంబందించి కౌంటర్లు దాఖలు చేయడం సంబంధిత పనులు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. వ్యవసాయేతర భూవినియోగం గుర్తించి నాలా పన్నులు వసూలుచేయాలని తెలిపారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి చౌకధరలదుకాణాలు, గొడౌన్లు, బియ్యం మిల్లులను తనిఖీచేసి నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదుచేయాలని తెలిపారు. పత్రికలలో వచ్చిన వ్యతిరేకవార్తలపై వెంటనే చర్యలు తీసుకొని, నివేదికలను అందజేయాలని జాయింటు కలెక్టరు తెలిపారు. రికార్డురూంలను సక్రమంగా నిర్వహించాలని, భద్రతకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి పూర్తి వివరాలకు, సందేహాల నివృత్తికై వారి మండల తహశీల్దారు కార్యాలయంలో ప్రజలు సంప్రదించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కె.కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, బి.జె.ఆర్.యు.ఎస్.ఎస్. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.రమామణి, రెవిన్యూ డివిజినల్ అధికారులు వి.వి.రమణ, షేక్ ఆయిషా, కలెక్టరుకార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, సెక్షను సూపరింటెండ్‌ంట్ లు, సర్వేశాఖ సహాయ సంచాలకులు గోపాలరాజ, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

చత్తీస్ ఘడ్
తెలుగు మహాసభలకు ఆహ్వానం.
తెలుగు జానపదరంగ ప్రతినిధిగా
డాక్టర్.కుమార్ నాయక్ హాజరు.

పలాస,మార్చి 04,మేజర్ న్యూస్.

చత్తీస్ ఘడ్ తెలుగు మహాసభలు మార్చ్ 8, 9 తేదీలలో జరగనున్నాయి.అందుకు గాను తెలుగు జానపదరంగ ప్రతినిధిగా డాక్టర్ కుమార్ నాయక్ హాజరుకానున్నారు.ఈ సభలు మారుతి మంగళ భవన్,గుడియారి సెక్టర్,రాయిపూర్ లో జరుగబోతోంది."మన తెలుగు జానపదాల కళా ప్రాంగణాన్ని ప్రారంభకులుగా"ఏ.పీ.జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. కుమార్ నాయక్ కు ఛత్తీస్ గడ్ తెలుగు సభల నిర్వహణ కమిటీ ఆహ్వానం పంపింది . "మన తెలుగు జానపదాలు"అనే అంశము పై పలువురు వక్తలు వేదికలో మాట్లాడుతారని, ఆవేదికలో పాల్గొనే అరుదైన అవకాశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,శ్రీకాకుళం జిల్లా నుండి కాశీబుగ్గ కు చెందిన డాక్టర్ కుమార్ నాయక్ కు లభించడం పట్ల జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు తెప్పల కృష్ణమూర్తి,ఉ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా కులగణన చేపట్టాలి

- :ఎపి బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు

విజయనగరం టౌన్ , మార్చి5, మేజర్ న్యూస్ :

విజయనగరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా కులగణన చేపట్టాలని ఎపి బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మెజార్టీ ప్రజలు గా ఉన్న వెనక బడిన వర్గాలు అంటే బీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఇప్పటికీ వెనకబడే ఉన్నారన్న సంగతి గమనించాలన్నారు. విజయనగరం ఎస్ కన్వెన్స్ టిఎస్ఆర్ గ్రాండ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, 54 శాతం ఓటు బ్యాంకు కలిగిన వెనకబడిన తరగతుల ప్రజలు తాము ఎన్నుకుంటున్న రాజకీయ పార్టీల ద్వారా సామాజిక న్యాయం పాటించకపోవడం వల్ల నేటి పరిస్థితి కొనసాగుతూ వస్తుందని విచారం వ్యక్తం చేశారు. కనీస ప్రాథమిక హక్కులు కూడా పొందలేని స్థితిలో బిసీ వర్గాలు ఇంకా ఉన్నాయంటే పాలకులు సిగ్గుపడాల్సి ఉందన్నారు. కనీస విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లు సమాన స్థాయిలో అందడం లేదన్నది అందరికీ తెలిసిందేనన్నారు. అందుకే ఎపి బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ బీసీ వర్గాలను రాజకీయ చైతన్యం వైపు మళ్లించాలని దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ఈరోజు విజయనగరం రావడం జరిగింది. కులాలుగా, కుల సంఘాలుగా బీసీలు విడిపోతున్నారని అందరూ ఒకే త్రాటి మీదకి వచ్చి బీసీ వేదికపై వచ్చి తమ ఉమ్మడి గళం వినిపించాలన్నదే ఎపి బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ లక్ష్యంగా పేర్కొన్నారు. ఈరోజు కులవృత్తుల స్థానంలో కార్పొరేట్ సంస్థలు తమ వస్తువులను ప్రవేశ పెట్టడం వల్ల బీసీ వర్గాల ఉపాధి పడిపోయిందని వాపోయారు. ప్రత్యామ్నాయంగా పాలకులు నేటికీ బీసీలకు ఏ విధమైన సహాయము అందించకపోవడం విచారకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ తమ సంఘం ఉద్యమిస్తున్నదని తెలియజేశారు. సమగ్ర కుల గణన జరగకుండా బీసీలకు న్యాయం జరగదని ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా బిసి జాతీయ నాయకురాలు దొమ్మేటి శిరీష మాట్లాడుతూ, త్వరలోనే పార్లమెంట్లో మహిళా బిల్లు ఆమోదించబడుతుందన్న ఆశా భావం వ్యక్తం చేస్తూ, మహిళలు రాజ్యాధికారం లో వాటా సాధించినప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందన్న వాస్తవాన్ని మహిళలు కూడా గుర్తించాలని కోరారు. విజయనగరం జిల్లా ఎపి బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా తాడ్డి శ్రీనివాసరావు నాయుడు :విజయనగరం జిల్లా ఎపి బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా, ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామిక వేత్త తాడ్డి శ్రీనివాసరావు నాయుడు అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు నియమిస్తున్నట్లు గూడూరు వేంకటేశ్వర రావు తెలియజేశారు. ఈ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ మండల స్థాయి గ్రామ స్థాయి వరకు వారి ద్వారా కమిటీలు నియామకం చేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాడ్డి శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ, బీసీల సమస్యల పట్ల పూర్త అవగాహన ఉన్న గూడూరి వెంకటేశ్వరరావు గారి నాయకత్వంలో విజయనగరం జిల్లాలో గ్రామస్థాయి వరకు బీసీలను చైతన్యం చేసే కార్యక్రమం చేపడతామన్నారు. ఈ సందర్భంగా పి బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ నేతలుగా పలువురిని నియామకాలు చేశారు. వారిలో జిల్లా ఉపాధ్యక్షులుగా ముల్లు పైడి నాయుడు, మరో ఉపాధ్యక్షుడిగా వల్లూరి గౌరీ నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా పొట్నూరు నారాయణరావు లను నియమించారు.

మార్చి 5న సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ప్రారంభం.!

-ప్రారంభించిన ఎంపీడీఓ, ఏఈ లు జి.భాస్కరరావు, శివకుమార్ లు.!

మెరకముడిదాం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్.!

మండలంలో వేసవికాలంలో మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు 29 గ్రామ పంచాయతీలలో సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు, ఆ శాఖ ఏఈ శివకుమార్ లు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్చి 5వ తేదీ నుండి ఏప్రిల్ 28 తేదీ వరకూ ఉంటుందన్నారు. పంచాయతీల వారీగా వాటి వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 5వ తేదీన బైరిపురం, 6న బుదరాయవలస, 7వ తేదీన చెల్లాపురం, చినరవ్యం, 10వ తేదీన విశ్వనాధపురం, పెదరవ్యం, కిలారిపేట, 11న చినబంటుపల్లి 12న పతివానిపేట, వాసుదేవపురం, సింగవరం, 13న గాదెలమర్రివలస, శివందరవలస, 15న సీతారాంపురం నల్లపురాజుపేట నారప్పదరవలస, బడ్నాయనవలస, 17న గొట్టిపల్లి, 18,19,20 తేదీలలో గర్భాం, 21న కొత్తవీధి, పెదమంత్రిపేట 22న చినమంత్రిపేట, బోడందరవలస, లెంకపేట, 24న నరసయ్య పేట, 25న గరుగుబిల్లి, 26న పెదపూతికవలస, చినపూతికవలస, 27న గొల్లలవలస, మిరాసిపేట, పైలపేట, 28న రాచపేట, 29న సిరిదేవిపురం, ఏప్రిల్ 2న యాడిక, 3న ఇప్పలవలస, 5న బిల్లల వలస, 7న కొండలావేరు, భగీరథపురం, బాణాం, 8న కొర్లాం, కొత్తకర్ర 9న సిరియాలపేట, కుంచుగుమడాం 10న మెరకముడిదాం, పాలేం 11న రామయ్య వలస, పాంద్రంకిపేట, 14న గొట్టిపల్లి గ్రామాలలో బోర్ వెల్స్ రిపేరు చేయుటకు మండల ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఎంపీడీఓ గొర్లె. భాస్కరరావు,, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివ కుమారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బోర్ మెకానిక్ దేవుడు తో పాటు అవుట్సోర్సింగ్ ఎన్ఎమ్ ఆర్ బోర్ మెకానిక్లు రాజు, సీతారాములు పాల్గొన్నారు.

కార్మికుల పై రూల్స్ పెట్టి వేధిస్తున్నారు

-ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మండిపాటు

మార్చి5, మేజర్ న్యూస్ :

ప్రభుత్వ ఆసుపత్రిల్లో, వైద్య కళాశాలలో పని చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్ మొదలైన కాంట్రాక్టు వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ విపరీతమైన పనిభారం మోపి వేధిస్తున్న హాస్పిటల్స్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్, డిసిహెచేఎస్ లు కాంట్రాక్టర్లు చేత పెరిగిన జీతాలు, పిఎఫ్ డబ్బులు, ఈ.ఎస్.ఐ కార్డులు ఎందుకు ఇప్పించలేకపోతున్నారని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మండిపడ్డారు. బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా చేసి జిల్లా సూపరింటెండెంట్ గార్కి వినతిపత్రం అందజేశారు. అనంతరం బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ హాస్పిటల్స్ లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్కచేయకుండా పనులు చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు జీవితాలను రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ దళారీ వ్యవస్థ చేతుల్లో పెట్టేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వనప్పుడల్లా రోడ్డెక్కి ధర్నాలు చేస్తేనే జీతాలు వేస్తారు లేకుంటే వారిని పండుగల్లో కూడా పస్థులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రభుత్వ సర్వజన, ఘోష, వైద్య కళాశాల, పి.హెచ్.సి, సి.హెచ్.సి, ఏరియా ఆసుపత్రలల్లో పనిచేత్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు, సూపర్వైజర్లకి ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్ కి 16000, సెక్యూరిటీ గార్డులకి జి.ఓ నెం. 43 ప్రకారం 12,688/- జీతాలు ప్రకటించిన ప్రభుత్వం వర్కర్స్ జీతభత్యాల విషయం తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాకు చెందిన టి.వి.టి గ్రూప్స్ అనే కాంట్రాక్టురుకి, భీమవరంలో ఉన్న స్కాట్ ల్యాండ్ గ్రూప్ కాంట్రాక్టరుకి గత ప్రభుత్వం అప్పగించి కమిషన్లకి ఆశపడి దళారీ వ్యవస్థను ప్రోత్సహించడం వలనే వైసిపి కి కార్మికులు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇలా దళారీ చేతుల్లో పెట్టడం వలన పెరిగిన వేతనాలు ఇవ్వకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్స్ బ్రతుకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందకపోవడం వలన ధరల భారాలను తట్టుకోలేక అప్పులపాలు అయ్యి వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్టరు మారిన తర్వాత సుమారు 45 మాసాలు నుంచి పి ఎఫ్ ఎంత జమ అవుతుందో, ఈఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో ఇంతవరకు ఫే స్లిప్పులు ధ్వారా తెలియజేయకుండా నాటకాలాడుతూ తక్కువ వేతనాలు చూపిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. హాస్పిటల్స్ వార్డులు పెరగిడం వలన ఆసుపత్రిలో సరిపడా వర్కర్స్ నియమించకుండా తక్కువ మంది వర్కర్స్ తో వెట్టిచాకిరీ చేయించుకుని ప్రభుత్వం జారీ చేసిన జీవో 549 ప్రకారం జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టరు కార్మికులందర్నీ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కరోనా సీజన్లో కూడా ఇల్లు, పిల్లల్ని వదిలి ప్రాణాలు పణంగా పెట్టి, కరోనా రోగులకు సేవ చేసి వర్కర్స్ అందరూ కరోనా బారిన పడిన వారిని కనీసం గత ప్రభుత్వం లో ఎవ్వరూ పట్టించుకోలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి 9 మాసాలు కవస్తున్న కూటమి హామీలు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు వెంటనే కలుగజేసుకొని ప్రభుత్వ ఆసుపత్రిల్లో, వైద్య కళాశాలలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసి ప్రతి నెలా జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పై వేధింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని అన్నారు. పోరాటాలు మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు పురం అప్పారావు, దేగల అప్పలరాజు, ఆసుపత్రిల్లో, వైద్య కళాశాల పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సూపర్వైజర్లు పాల్గొన్నారు

ప్రభుత్వ ఉద్యోగులంతా మార్చి 16లోగా ఆన్‌లైన్ శిక్షణ పూర్తిచేయాలి

-ఐగాట్ కర్మయోగి ద్వారా మూడు అంశాల్లో ప్రతి ఉద్యోగికి శిక్షణ

విజయనగరం బ్యూరో, మార్చి 05, మేజర్ న్యూస్ :

జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులంతా మార్చి 16వ తేదీలోగా ఐగాట్ కర్మయోగి పోర్టల్ ద్వారా తప్పనిసరిగా ఆన్‌లైన్ శిక్షణ పూర్తిచేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగుల శక్తి సామర్థ్యాలను పెంచడానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం యీ ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల డిడిఓలతో బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమ పరిధిలోని ఉద్యోగులంతా మూడు అంశాలపై తప్పనిసరిగా శిక్షణ పూర్తిచేసుకొనేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగుల ప్రవర్తన నియమావళి, పర్యావరణ అంశాలపై అవగాహన, నైతిక పాలన తదితర అంశాలపై శిక్షణలు పూర్తిచేయాలన్నారు. కర్మయోగి శిక్షణ పూర్తిచేయడంలో ఆయా విభాగాధిపతులంతా ప్రత్యేక శ్రద్ధ కనబరచి నిర్ణీత గడువులోగా ఉద్యోగులు శిక్షణ పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో యీ శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రణాళిక విభాగం నుంచి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొని ఉద్యోగులకు ఆన్‌లైన్ శిక్షణపై అవగాహన కల్పించారు.

భోగాపురం విమానాశ్రయానికి మెరుగైన రోడ్డు కనెక్టివిటీ కల్పించాలి

-అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే లోకం నాగమాధవి

నెల్లిమర్ల, మార్చి 5, మేజర్ న్యూస్:

భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి మెరుగైన రోడ్డు కనెక్టివిటీ కల్పించాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి కోరారు. ఈ మేరకు బుధవారం లోకం నాగమాధవి అసెంబ్లీలో విమానాశ్రయానికి రోడ్డు కనెక్టివిటీపై ప్రస్తావించారు. ఆ ప్రాజెక్టు ముందుకు వెళ్లడానికి సముచిత రోడ్లు సదుపాయం అవశ్యకతపై వివరించారు. ముక్కాం నుంచి వాకివలస, దిబ్బలపాలెం – సవరవిల్లి, పోలిపల్లి – మోదవలస, బైరెడ్డిపాలెం – సబ్బన్నపేట, కంచేరు నుంచి రామచంద్రపేట వరకూ రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ రహదారులు నిర్మాణం వల్ల విమానాశ్రయానికి రవాణా సౌకర్యం సులువు అవుతుందన్నారు. అలాగే వ్యాపారం, పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి వేగవంతమవుతోందని చెప్పారు. ప్రాజెక్టు చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి వేగవంతమవుతుందని వెల్లడించారు. రహదారి ప్రాజెక్టుని త్వరితగతిన ఆమోదించి పనులు వేగవంతం చేయాలని చెప్పారు. నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ పూర్తి సహకారం కావాలని కోరారు.

ఉపాధి వేతనదారులకు గరిష్ట వేతనం రూ.300డ్వామా పిడి శారదాదేవి

రామభద్రాపురం, మార్చి 05 , మేజర్ న్యూస్ :

కొలతల ప్రకారం పనిచేసే ఉపాధి వేతనదారునికి గరిష్ట వేతనం రూ.300/- లు వచ్చేవిధంగా చూడాలని డ్వామా పిడి శారదాదేవి ఆదేశించారు. ఆమెరామభద్రపురం మండలంలోని దుప్పలపూడి, ముచ్చెర్లవలస పంచాయితీలలో జరుగుతున్న పంటసంజీవిని(ఫార్మ్ పాండ్) , రింగ్ ట్రెంచ్‌లుగోశాలల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్, సాంకేతిక సహాయకులు, బిఎఫ్‌టిలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఎక్కువ పని గంటలు పనిజరిగేలా చూడాలని, ఉదయం 6.00 గంటలకే పనులకు హాజరయ్యేలా చూడాలని కోరారు. ముందస్తుగా మార్కింగ్ చేసి పనులను సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో సరాసరి వేతనం తక్కువుగా ఉందన్నారు. ముఖ్యంగా రామభద్రపురం,బాడంగి, తెర్లాం మండలాల ఉపాధి నందు గరిష్ఠ వేతనం రూ.300 లు వచ్చేటట్లు గా పనులను నిర్వహించాలని చెప్పారు. ఈ మేరకు ఉపాధి సిబ్బంది మేట్లుకు, వేతనదార్లుకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇదేవిధంగా కంపోస్టు పిట్స్, సోక్ పిట్స్ పనులను కూడా త్వరితి గతిన పూర్తిచేయాలని చెప్పారు. లైవ్ ఆడిట్ మరియు సి.ఆర్.డి బృందాలు జిల్లాలో పర్యటిస్తున్నాయని, సమయపాలన పాటిస్తూ ఆ పని ప్రదేశంలో ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. పని ప్రదేశంలో పనికికావలిసిన పని ముట్లు , నీడ, నీరు వంటి సౌకర్యాలను ఉండెటట్లు గా సంబందిత మేటు, క్షేత్ర సహాయకులు చూడవలెనని సూచించారు. ఈ వారం లో 100% సోక్ పిట్స్ ను పూర్తి చేయాలని, మంజూరు అయిన ఫారం పాండ్స్ అన్నింటినీ మొదలు పెట్టి, ఒక్కొక్క ఫారం పాండ్ కు 15 నుండి 20 మంది వేతనదార్లకు పనికల్పించవలెనని పిడి ఆదేశించారు.

సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ప్రారంభం.

మెరకముడిదాం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్.!

మండలంలో వేసవికాలంలో మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు 29 గ్రామ పంచాయతీలలో సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు, ఆ శాఖ ఏఈ శివకుమార్ లు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్చి 5వ తేదీ నుండి ఏప్రిల్ 28 తేదీ వరకూ ఉంటుందన్నారు. పంచాయతీల వారీగా వాటి వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 5వ తేదీన బైరిపురం, 6న బుదరాయవలస, 7వ తేదీన చెల్లాపురం, చినరవ్యం, 10వ తేదీన విశ్వనాధపురం, పెదరవ్యం, కిలారిపేట, 11న చినబంటుపల్లి 12న పతివానిపేట, వాసుదేవపురం, సింగవరం, 13న గాదెలమర్రివలస, శివందరవలస, 15న సీతారాంపురం నల్లపురాజుపేట నారప్పదరవలస, బడ్నాయనవలస, 17న గొట్టిపల్లి, 18,19,20 తేదీలలో గర్భాం, 21న కొత్తవీధి, పెదమంత్రిపేట 22న చినమంత్రిపేట, బోడందరవలస, లెంకపేట, 24న నరసయ్య పేట, 25న గరుగుబిల్లి, 26న పెదపూతికవలస, చినపూతికవలస, 27న గొల్లలవలస, మిరాసిపేట, పైలపేట, 28న రాచపేట, 29న సిరిదేవిపురం, ఏప్రిల్ 2న యాడిక, 3న ఇప్పలవలస, 5న బిల్లల వలస, 7న కొండలావేరు, భగీరథపురం, బాణాం, 8న కొర్లాం, కొత్తకర్ర 9న సిరియాలపేట, కుంచుగుమడాం 10న మెరకముడిదాం, పాలేం 11న రామయ్య వలస, పాంద్రంకిపేట, 14న గొట్టిపల్లి గ్రామాలలో బోర్ వెల్స్ రిపేరు చేయుటకు మండల ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఎంపీడీఓ గొర్లె. భాస్కరరావు,, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివ కుమారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బోర్ మెకానిక్ దేవుడు తో పాటు అవుట్సోర్సింగ్ ఎన్ఎమ్ ఆర్ బోర్ మెకానిక్లు రాజు, సీతారాములు పాల్గొన్నారు.

ఆడపిల్లకు చదువు ఆయుధం లాంటిది

-మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి - ఐసిడిఎస్ పిఓ , బి అనంతలక్ష్మి

మక్కువ , మార్చి 5, మేజర్ న్యూస్ :-

ఆడపిల్లలకు చదువు ఆయుధం లాంటిదని , ప్రతి ఆడపిల్ల ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి అనంతలక్ష్మి సూచించారు. బుధవారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలో కాశీపట్నం కేజీబీవీ పాఠశాలలో మహిళా దినోత్సవం వారోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల 10వ తరగతి , ఇంటర్మీడియట్ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆడపిల్లలకు చదువు వజ్రాయుధం లాంటిదని ఆమె సూచించారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలంటే చదువు ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. ఆడపిల్ల చదువు... సమాజానికి వెలుగని ఆమె వివరించారు. ప్రతి ఆడపిల్ల పురుషులకు దీటుగా ఉద్యోగాలలో రాణించాలంటే , ఉన్నత చదువులు చదువుకొని మీ భవిష్యత్తుకు మీరే బంగారు బాట వేసుకోవాలని సూచించారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే ఆడపిల్లలకి భవిష్యత్తు లో రాబోయే అవకాశాలు అందుకు చేయాల్సిన కృషి సాధించాల్సిన ఉద్యోగాల అవకాశాల గురించి సందర్భంగా ఆమె విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ పి రాజశ్రీ, మహిళా పోలీస్ పి రేవతి, అంగన్వాడీ కార్యకర్త ఎ లలిత తో పాటు కేజీబీవీ ఘంటసాల సిబ్బంది పాల్గొన్నారు.

సమయానికి సచివాలయాలు తీయరు...

పార్వతీపురం రూరల్ మార్చి 5 (మేజర్ న్యూస్):

మండల కేంద్రానికి కోత వేటు దూరంలో ఉన్న సచివాలయ సమయానికి తీయకపోవడంతో ఏం జరిగిందో తెలియక పంచాయతీ ప్రజలు ఎదురు చూశారు. బుధవారం ఉదయం 10.30 సమయం దాటిపోతున్న సచివాలయానికి సంబంధించి ఏ ఒక్క ఉద్యోగి సమయానికి కార్యాలయ తాళాలు కూడా తీయలేదు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్నికల కోడ్ ముగియడంతో వ్యక్తిగత అర్జీలతో పాటు కొందరి వ్యక్తిగత అర్జీలు ఇచ్చేందుకు, వారి యొక్క సమస్యను వివరించేందుకు సచివాలయలకు వచ్చిన వారికి చేదు అనుభవమే ఎదురయింది. వాస్తవానికి వెంకంపేట పంచాయతీ పరిధిలో గల సచివాలయ సిబ్బంది యొక్క తీరు రోజురోజుకు వివాదాస్పదమవుతుంది. ఇక్కడ ఎవరెవరు విధులు నిర్వహిస్తున్నారు ...? ఏ అధికారి ఏ సమయంలో అందుబాటు ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. సమయానికి సచివాలయం తెరిచి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఒకవైపు ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ ఇక్కడ ఉద్యోగులకు మాత్రమే చెవికెక్కడం లేదన్నది పలువురి ఆరోపణ. సుదూర ప్రాంతాల్లో ఉద్యోగాలు నిర్వహిస్తూ సమయానికి కార్యాలయానికి ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు చేరుకొని ప్రజలకు సేవలు అందిస్తుంటే ...,మండల కేంద్రానికి కొద్ది కిలోమీటర్ల దూరంలో ఉన్న వెంకంపేట సచివాలయ ఉద్యోగుల తీరే వేరని చెప్పాలి. ఇప్పుడు ఏ అధికారి వస్తారో ఎవరి ఇంటి ముఖం పడతారు తెలియడం లేదని గ్రామస్తులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఎప్పటికైనా ఉన్నతాధికారుల దృష్టిసారించి సచివాలయ పాలన వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది .అలాగే సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అంగన్వాడి చిన్నారుల ఎత్తు ,బరువు ముఖ్యం

పార్వతీపురం రూరల్ మార్చి 5 (మేజర్ న్యూస్):

అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల యొక్క ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ముఖ్యంగా వారి యొక్క ఎత్తు బరువు లెక్క కట్టాలని పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని సూపర్వైజర్ బంగారమ్మ అన్నారు. మండలంలోని పెదకొండపల్లి సెక్టార్ పరిధిలో గల ఎంఆర్ నగరం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రతి చిన్నారికి పౌష్టికాహారం సక్రమంగా అందాలని అలాగే గర్భిణీలు బాలింతలకు కూడా ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహార సామాగ్రిని పంపిణీ చేయాలని సూచించారు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య మరింత పెరగాలని అంగన్వాడి కేంద్రాలు మంచి వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఇందులో భాగంగా ప్రతి అంగన్వాడీ భవనానికి రంగులు వేయడం విద్యుత్ దీపాలు త్రాగునీరు వంటివి అందుబాటులోకి వచ్చాయని వివరించారు.

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారినికలిసిన మాజీ ఎమ్మెల్యే

-దివ్యాశీస్సులు తీసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం, మార్చి 5, మేజర్ న్యూస్ :

వికాస తరంగాణి పార్వతీపురం అధ్యక్షులు పురపాలక సంఘం వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేస్వరరావు ఆధ్వర్యంలో నేడు పార్వతీపురంలో నిర్వహించనున్న శ్రీరామ పాదుకా పట్టాభిషేకం కార్యక్రమానికి పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో ఈరోజు సాయంత్రం జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరగనుండగా ఆ కార్యక్రమానికి ముందుగా పోలీసు స్టేషన్ రోడ్డు లో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో చిన్న జీయర్ స్వామి వారు స్వయాన వికాస తరంగని సేవకులకు, భక్తులకు దివ్యాశీస్సులు అందచేసిన క్రమంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు , వైసిపి ప్రజా ప్రతినిదులు, ముఖ్య నాయకులుతో కలిసి చిన్న జీయర్ స్వామి వారిని దర్శించుకుని వారి దివ్యాశీస్సులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి వారు మాజీ ఎమ్మెల్యే జోగారావు కి శాలువా వేసి దీవించి ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కొండపల్లి రుక్మిణి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, కౌన్సిలర్ సభ్యులు చీకటి అనురాధ, ఏస్ లావణ్య, వై త్రినాథ, యువజన విభాగం అధ్యక్షులు కోరాడ శేఖర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హర్షించదగ్గ విషయం: ఏ ఐ ఎస్ ఎఫ్

పార్వతీపురం రూరల్ మార్చి 5 (మేజర్ న్యూస్):

గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర శాసనసభలో ప్రస్తావించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ,ఆయన చొరవతో రానున్న విద్యా సంవత్సరంలోనైనా సమస్యలు పరిష్కారం కావాలని , ప్రభుత్వ విద్యా వ్యవస్థ మరింత బలపడాలని ,ఇది ఎంతో హర్షించదగ్గ విషయమని ఏఐఎస్ఎఫ్ మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ అన్నారు. ఎమ్మెల్యే తీసుకున్న చొరవ విద్యార్థి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గురుకుల పాఠశాలు సమస్యల పరిష్కారం చేయాలని అనేకసార్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా హాస్టల్ సమస్యల పరిష్కారం పోరాటాలు నిర్వహించిందన్నారు.ప్రజా ప్రతినిధులకు కూడా వినతి పత్రాలు అందజేశామన్నారు.ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా హాస్టల్స్ సందర్శన కార్యక్రమం నిర్వహించమన్నారు.ఏ హాస్టల్ కి వెళ్లిన విద్యార్థులు సమస్యలతో స్వాగతం పలుకుతున్నారు అని అన్నారు. ప్రస్తుతం అన్ని హాస్టల్స్ లో సమస్యలు ఉన్నాయని అన్నారు.అనేక హాస్టల్స్ మరమ్మత్తులకు నోచుకోలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు.అలాగే జిల్లా వ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ హాస్టల్స్ మరియు గిరిజన సంక్షేమ హాస్టల్స్ సమస్యల పరిష్కారానికి కూడా రానున్న రోజుల్లో ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సీసోడియాను (ఐ ఏ ఎస్)కలిసిన

-నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, మార్చి 5, మేజర్ న్యూస్ :

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రెవిన్యూ భూ మరియు విపత్తుల నిర్వహణ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఆర్.పి. సిసోడియా ను ఎమ్మెల్యే విజయ్ చంద్ర కలిశారు. నియోజకవర్గంలో భూ రికార్డులు తదితర అంశాలపై చర్చించారు. భూ రికార్డులు సరిగా లేవని, ఈ కారణంగా అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే సిసోడియాకు వివరించారు. నియోజవర్గ పరిధిలో 70 వరకు చెరువులు ఉండగా ప్రస్తుతం 14 అయ్యాయని, అనేక ఆక్రమాల వల్ల ఈ పరిస్థితి ఎదురైందని అధికారికి ఎమ్మెల్యే వివరించారు. భూ రికార్డులు సక్రమంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని అలాగే నియోజకవర్గంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాలుపై ప్రత్యేక కమిషన్ వేయాలని ఎమ్మెల్యే కోరారు.

బోర్ వేశారు... కనెక్షన్ మరిచారు.

-త్రాగునీరు లేక గిరిజనుల అవస్థలు

పార్వతీపురం రూరల్ మార్చి 5 (మేజర్ న్యూస్):

మండలంలోని వెలుగు వలస పంచాయితీ ములుగువలస గిరిజన గ్రామంలో ఏడాదిక క్రితం సంబంధిత అధికారులు బోరు ఏర్పాటు చేసి కనెక్షన్ మరిచారు.ఇప్పటివరకు మోటార్ ఇంటింటి కొళాయి కలెక్షన్ ఇవ్వకపోవడంతో గిరిజనులు కలుషిత నీరుని మంచినీరుగా వాడుతూ ఎప్పటికప్పుడు అనారోగ్య పాలు అవుతున్నారు. గతంలో అనేక మార్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం లేదని సిపిఎం పార్టీ నాయకులు పి. రాము ఆరోపించారు. వేసవికాలం సమీపిస్తుండడంతో గిరిజనులు మరింత నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుందని, మురగవలస గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను తక్షణమే అధికారులు స్పందించి త్రాగునీరు సమస్యకు పరిష్కారం చూపాలని లేదంటే గిరిజంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మండలంలో క్రాస్ ప్రోగ్రాం జరుగుతున్న వేళ మంచినీరు కోసం గిరిజనులు ఇబ్బందులు పడుతున్న సంఘటన వెలుగులోకి రావడం విచారకరం.

మన్యం జిల్లాలో పీఎం జన్మాన్ పథకం కింద 5000 గృహాలు మంజూరు.

-మన్యం జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్ర రెడ్డి.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 5, (మేజర్ న్యూస్).

పార్వతీపురం మన్యం జిల్లాలో 15 మండలాల్లో పిఎం జన్మాన్ పథకంలో భాగంగా పిటిజి గిరిజనులకు 5000 గృహాలు మంజూరయ్యాయని, ఇవన్ని కూడా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయని పార్వతీపురం మన్యం జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రామచంద్ర రెడ్డి తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మన్యంలో బుధవారం పర్యటించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. గృహ నిర్మాణల పనితీరు ఎలా ఉంది, ఏమేరకు ఇల్లు నిర్మాణం జరిగింది, లబ్ధిదారులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకునేందుకు తాను వచ్చినట్లు చెప్పారు. ఇంటి నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని తెలిపారు. ఇంటి నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.రెండు లక్షల 39,000 నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో నిలిచిపోయిన బిసి, ఎస్సి ల ఇళ్లకు కొంత నగదు సాయం చేసే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని అన్నారు. జిల్లాలో దాదాపు 18000 ఇంటి నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని, వీటికి ప్రభుత్వం కొంత ఇన్సెంటివ్ ఇవ్వడం ద్వారా పనులు పూర్తి చేయడానికి వీలుంటుందన్నారు. వర్షాకాలం రాకముందే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. లెంటల్ స్థాయికి ఇంటి నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో ఇసుక సరఫరాకు ఆటంకం లేకుండా మాట్లాడడం కూడా జరుగుతుంది అన్నారు. ఆయన పర్యటనలో భాగంగా మండలంలోని రేగల పాడు, అడ్డంగూడ, కన్నయ్య గూడ గ్రామాల్లో సందర్శించి గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడారు. గృహ నిర్మాణాలు జరుగుతున్న పనితీరు, లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రెడ్డి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత అఫిలియేషన్ కోసం ఏయూ బృందం పరిశీలన.

-కళాశాలలో తరగతులు, ల్యాబ్స్ క్షుణ్ణంగా పరిశీలించిన అధ్యాపక బృందం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 5, (మేజర్ న్యూస్).

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పర్మినెంట్ ఎఫిలియేషన్ మంజూరు నిమిత్తం కళాశాల పరిశీలనకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కంప్యూటర్ సైన్స్ డాక్టర్ కె.వెంకట్రావు మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ డాక్టర్.పి.బి పడాల్ లు బుధవారం కళాశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీవరం ఆధ్వర్యంలో కళాశాలలోని వివిధ డిపార్ట్మెంట్లను, తరగతి గదులను, ల్యాబ్ లను, రికార్డులను ప్రొఫెసర్లు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు పరిశీలించిన నివేదికలను రాసుకుని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సమర్పిస్తారని ప్రిన్సిపల్ శ్రీవరం తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం దింస నృత్యాన్ని విద్యార్థినిలు ప్రదర్శించగా ప్రొఫెసర్లు చూసి ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆంధ్ర యూనివర్సిటీ ఉన్నతాధికారులు తమ కళాశాలకు శాశ్వత అఫిలియేషన్ ను మంజూరు చేస్తారని ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రామయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ కల్పన, శ్రీవాణి, తులసి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఏ యూనియన్ నుంచి వచ్చిన ప్రొఫెసర్లకు కళాశాల విద్యార్థినిలు పూల గుచ్చాలను అందించి స్వాగతించారు.

పంచాయతీలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా 2 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.

-కైలాస నాధ స్వామి ఆలయ వార్షికోత్సవం, గ్రామ దేవత పండగలకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం-సర్పంచు గౌరీ శంకర్రావు.

గుమ్మలక్ష్మీ పురం, మార్చి 5, (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం గ్రామపంచాయతీలో రానున్న రోజుల్లో మార్చి 25 నుండి శ్రీశ్రీశ్రీ కైలాసనాథ ఆలయం వార్షికోత్సవం, అలాగే మే 12 నుండి 21 వరకు వ్యాపారమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు కూడా ఉన్నాయన్న ఉద్దేశంతో విద్యుత్ సమస్యలు భవిష్యత్ కార్యాచరణ కోసం మండల విద్యుత్తు ఏఈ రవికుమార్ తో మాట్లాడిన తక్షణమే పంచాయతీకి 100 కెవి విద్యుత్ నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు చేశారని సర్పంచ్ గౌరీ శంకర్రావు తెలిపారు. ఈ మేరకు కైలాసనాథ స్వామి యాత్ర ప్రాంగణంలో ఒక ట్రాన్స్ఫార్మర్, అలాగే భద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా 100 కేవి ట్రాన్స్ఫార్మర్ లను కొత్తగా వేయడం జరిగిందన్నారు. గ్రామంలో కూడా డ్యామేజ్ ఫోల్స్ స్థానంలో కొత్త ఫోల్స్ కూడా వేయడం జరిగిందని తెలిపారు. గ్రామ దేవత పండగల సమయంలో గ్రామంలో ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉండకుండా చేస్తామని కూడా హామీ ఇవ్వడం జరిగిందని ఏఈ రవికుమార్ తెలిపారని అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక గడ్డి కాలనీలో ఎల్ఐ లక్ష్మణరావు, లైన్మెన్లు రమణ, కిషోర్ లు, జూనియర్ లైన్మెన్ ఆనంద్ పాల్గొని స్ట్రీట్ లైట్ లను కూడా వేశారని తెలిపారు. ఈ మేరకు పంచాయతీ ప్రజలు అందరి తరపున విద్యుత్తు సిబ్బందికి ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.

కమిటీతో నిగ్గు తేలేనా...

-భూ అక్రమాలపై దర్యాప్తుకు ఎమ్మెల్యే పట్టు.. -మాజీ ఎమ్మెల్యే ల్యాండ్ మాఫియా పై అసెంబ్లీలో ప్రస్తావం.... -వైసిపి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు...

పార్వతీపురం రూరల్ మార్చి 5 (మేజర్ న్యూస్):

ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని చట్టాన్ని చుట్టం లా మార్చుకొని ఇష్టానుసారంగా అధికార దుర్వినియోగానికి పాల్పడి అవినీతి అక్రమాలకు శ్రీకారం చుడితే అది ఏదో ఒక రోజు పిడుగు గా మారి మీద పడుతుంది అన్నది అక్షర సత్యం. అందుకోసం కాస్త సమయం పట్టినప్పటికీ చేసిన పాపాలకు కర్మ అనుభవించక తప్పదనే వేదాలు కూడా వల్లిస్తున్నాయి. దీనికి సామాన్య ప్రజల నుంచి తప్పు చేసిన పెద్దపెద్ద నాయకులు, మేధావులు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందే. ఈ క్రమంలోకి వస్తుంది గత వైసిపి పాలనలో నియోజకవర్గంలో జరిగిన భూ అవినీతి అక్రమాల బాగోతం. అప్పటి వైసిపి ఎమ్మెల్యే జోగారావు ఇష్టానుసారంగా నియోజకవర్గ కేంద్రాన్ని భూ అక్రమాలకు నిలయంగా మార్చి చేసిన అవినీతి అంతా ఇంత కాదనే సర్వత్ర విమర్శలు అనిపిస్తున్నాయి. కంటికి కనిపించిన చెట్టు పుట్ట వాగు వంక చెరువు అని తేడా లేకుండా ఇష్టానుసారంగా తన అక్రమాల సామ్రాజ్యాన్ని విస్తరించారనే చెప్పాలి. అధికార మదంతో చిత్తశుద్ధిగా విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ అధికారులపై కన్నెర చేసి, దొంగ పత్రాలు, డాక్యుమెంట్లు, రికార్డులు సృష్టించి ఉన్న రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమ భూదందకు ఎదురులేదని భావించినప్పటి ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారు. దీంతో ఒక్కసారి ఆయన అంచనాలు తలకిందులయ్యాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే జోగారావు చేసిన అవినీతి అక్రమాలపై పూర్తి వివరాలను సేకరించింది. అంతేకాకుండా ఎన్నికల ప్రచార భాగంలో పార్వతీపురం పట్టణ నడి ఒడ్డున (పాత బస్టాండ్)ప్రసంగిస్తూ స్వయంగా చంద్రబాబు నాయుడు అలజంగి జోగారావు పేరును ప్రస్తావించారంటే ఆయన ఎంత ఘన చరిత్ర కలిగిన అక్రమార్కుడు అర్థం చేసుకోవచ్చు. అలాగే యువ నాయకుడైనా లోకేష్ బాబు ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా ఎమ్మెల్యే జోగారావు అవినీతి అక్రమాలు భూ దందాలను ప్రస్తావించారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జోగారావు చేసిన అవినీతి, అక్రమాలు లను కూకటి వేళ్ళతో సహా పెకిలి ఇస్తామని, అందుకు తగ్గ ఆధారాలు సాక్ష్యాలు అన్ని తన వద్ద ఉన్నాయని రెడ్ బుక్ లో జోగారావుకు కొన్ని పేజీలు కేటాయించాలని మండలంలోని వెంకంపేట సభలో లోకేష్ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎక్కడికక్కడ తెలుగు తమ్ముళ్లపై భౌతిక దాడులకు దిగడం, వారి ఆస్తులపై దౌర్జన్యాలకు పాల్పడడం వంటివి అప్పట్లో జోగారావు చేశారని పార్టీ అధిష్టానం కూడా దీనిపై దృష్టి సారించింది. ఊహించినట్లే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించడంతో ఎమ్మెల్యేగా బోనాల విజయ్ చంద్ర గెలుపొందారు. విజయం సాధించిన అప్పటినుంచి విజయ్ చంద్ర తనదైన శైలిలో పాలనలో ముందుకు సాగుతున్నారు. యువ ఎమ్మెల్యే కావడంతో ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు తావు లేకుండా కార్యకర్తలకు అండగా ఉంటూ సీనియర్ కార్యకర్తలకు, నాయకులకు అన్ని విధాలుగా అవకాశం ఇస్తూ ముందుకు వెళ్తున్నారు. ప్రతి అంశంపై పూర్తి అవగాహన సాధించి నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి పథంలో నడిపించాలో కార్యచరణ రచించు దూసుకుపోతున్నారు. ఒక్క పాలనలోనే కాకుండా గత వైసిపి పాలన చేసిన అవినీతి అక్రమాలను ఒక్కొక్కటిగా బయట పెడుతున్నారు. ఎప్పటికప్పుడు మాజీ ఎమ్మెల్యే జోగారావు పై ఆరోపణల అస్త్రం సంధిస్తూ పూర్తి సాక్షాదారాలతో పాటు నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తున్నారు. అక్కడితో ఆగకుండా ఎన్ని చెరువులు కబ్జా చేసి రియల్ ఎస్టేట్లో గా మార్చారు ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములను బినామీ పత్రాలు సృష్టించి స్వాధీనం పరుచుకున్నారు ఎక్కడెక్కడ జగనన్న కాలనీల పేరుతో లక్షల రూపాయలను దోచుకున్నారు అన్న పూర్తి వివరాలను స్వయంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర సంపాదించారని ఇటు అధికార వర్గాల్లో చర్చ కొనసాగుతుంది. ఇన్ని విధాలుగా మాజీ ఎమ్మెల్యే జోగారావు యొక్క అవినీతి చిట్టాను సంపాదించి పూర్తి ఆధారాలతో స్వయంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర శాసనసభలో ప్రస్తావించి అందరికీ ఆశ్చర్యానికి గురి చేశారనే చెప్పాలి రాజకీయాలంటే ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకోవడం సహజం అయితే పూర్తి సాక్షాధారాలతో పాటు స్వయంగా ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి స్పీకర్ ఎదుటే ఎమ్మెల్యే విజయ్ చంద్ర తనదైన శైలిలో నియోజకవర్గంలో గత వైసిపి పాలనలో జరిగిన భూ అక్రమాలపై పెదవి విప్పారంటే జోగారావు పై ఆయన ఎంత కఠినంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. అక్కడితో ఆగకుండా మాజీ ఎమ్మెల్యే జోగారావు అవినీతి అక్రమాలను నిగ్గు తేల్చేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఏది ఏమైనా విజయ్ చంద్ర చూపుతున్న దూకుడు వైసిపి వర్గాల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తుంది. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం దృష్టి సారించి కమిటీని ఏర్పాటు చేస్తే అనేకమంది వైసీపీ కీలక నేతలు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా కనబడుతుంది.

వేరు శనగ చెక్కతో ఎరువు తయారీ ప్రయోగం

పాచిపెంట, మార్చి 5, మేజర్ న్యూస్:

వేరు శనగ, నువ్వులు వంటి నూనె పంటల నుండి నూనె తీసివేసిన తర్వాత మిగిలిపోయిన చెక్క ఎంతో పోషకాలతో నిండి ఉంటుందని దీనిని ఎరువుగా వాడుకుంటే రైతులకు రసాయన ఎరువులపై ఖర్చు తగ్గుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు. మండలంలో కేసలి గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వేరుశనగ చెక్క ను ఎరువుగా ఉపయోగించే ప్రయోగాన్ని రైతు మీసాల మోహనరావు చోడి పంట క్షేత్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ ఒక కేజీ వేరుశనగ చెక్కను పిండి చేసి 5 లీటర్ల నీటిలో ఒక రాత్రి నానబెట్టి మరుసటి రోజు ఆ మిశ్రమానికి మరియొక ఐదు లీటర్ల నీటిని కలిపి ఒకరోజు ఉంచిన తర్వాత వడగట్టి ఒక 15 లీటర్ ట్యాంకు కు రెండున్నర లీటర్ల వడగట్టిన వేరుశనగ చెక్క ద్రావణాన్ని కలిపి పిచికారి చేసుకుంటే అన్ని రకాల సూక్ష్మ మరియు స్థూల పోషకాలు పంట కు లభిస్తాయని తెలిపారు. అలాగే ఒక కేజీ వేరుశనగ చెక్క ను 10 కేజీల బాగా చివికెన పశువుల ఎరువుతో కలిపి 48 గంటల తర్వాత పది సెంట్లు కు చల్లుకున్నట్లయితే వచ్చే రిజల్ట్ ను పరిశీలించి ప్రయోజనకరంగా ఉంటే రైతులకు తెలియజేయబడుతుందని అన్నారు. మొట్ట మొదటి సారిగా పాచిపెంట మండలంలో నే ఈ ప్రయోగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతులతో కలిసి 300 లీటర్ల ద్రవ జీవామృతాన్ని తయారు చేశారు. వేసవిలో ఘన జీవామృతాన్ని తయారు చేసుకుని ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్ కుమార్ మరియు లక్ష్మణ్ పాల్గొన్నారు.

చట్టాలు, హక్కులపై అవగాహన పెంచుకోవాలి

-జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి

పార్వతీపురం, మార్చి 5, మేజర్ న్యూస్ :

జిల్లాలోని ప్రతి ఒక్కరూ చట్టాలు, హక్కులపై పూర్తిగా అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి ఆడపిల్లలకు, మహిళలకు పిలుపునిచ్చారు. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమం మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. స్థానిక ఆర్.టి.సీ కాంప్లెక్స్ వద్ద గల ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. బాలికల చదువు దేశానికి వెలుగు, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం, బాలల రక్షణ మనందరి బాధ్యత నినాదాలతో అవగాహన చైతన్య ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో ఎస్పీతో పాటు ఏఎస్పీ సురాన అంకిత్ మహావీర్ పాల్గొని, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలికల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మహిళా సాధికారితకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. సమాజంలో మహిళల పట్ల గౌరవం చూపి, ఆత్మస్థైర్యం నింపాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తుచేసారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా సమానత్వంతో ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా అమ్మాయిలు సైబర్ నేరగాళ్ల మోసపూరిత మాటలు, ప్రలోభాలకు గురికారాదని హితవు పలికారు. ఆడపిల్లలు అన్నింటా రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమని, కావున ప్రతీ ఆడపిల్ల చదువుపై దృష్టి సారించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సురాన అంకిత్ మహావీర్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారిత అధికారి డా. టి.కనకదుర్గ, ఇతర అధికారులు, సీడిపీఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమానత్వం,సాధికారత ఎక్కడ?

సీతానగరం మార్చి 4 మేజర్ న్యూస్::::

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కే శైలజ అధ్యక్షతన సమావేశం జరిగింది . ఈ మేరకు మహిళ సదస్సులోఐద్వా నాయుకురాలు వి. రామలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77ఏండ్లు గడిచిన నేటికీ మహిళలకు సమానత్వం,సాధికారికత పదాలు అందని ద్రాక్ష. ఇప్పటికీ మహిళలు,చిన్నారులపై మరియు పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు జరుగుతున్నాయి.సమానత్వం సాధికారిత ఎక్కడ కనిపించడం లేదు, పైగా పోరాడి సాధించుకున్న మహిళల హక్కులను చట్టాలకు పాలక పార్టీలు తూట్లు పొడుస్తున్నాయి, మహిళలకు రక్షణగా ఉన్న 490 ఏ చట్టాన్ని నిర్వీర్యం చేశారు.సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన స్థానం కల్పించాలని భారత రాజ్యాంగం పేర్కొంది.చట్టం ముందు అందరూ సమానులే అని భారత శిక్ష మృతి స్పష్టం చేస్తుంది.కానీ ఇవన్నీ కాగితాలకే పరిమితమై పని ప్రదేశాలలో ఇతర చోట్ల మహిళా కార్మికులుకు అన్ని విధాల వేధింపులు ఎదుర్కొంటూ వాళ్లకి రక్షణ లేకుండా పోతుంది.ప్రభుత్వ సంస్థలు పరిశ్రమలలో తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న మహిళలకు రక్షణ లేదు, కలకత్తా అర్జీ మెడికల్ కాలేజీలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారం దేశమంత ఉలిక్కిపడేలా చేసింది.దేశంలో అత్రాస్, కత్వ, ఉన్నావ్, అత్యాచార మహిళలపై జరిగిన దాడులు మరువలేనివి ఉత్తరాఖండ్ లో నర్సు పై అత్యాచారం,హత్య.మరియు బీహార్లో 14 సంవత్సరాల దళిత బాలికపై అగ్రవర్ణాల సామూహిక అత్యాచారం ఇలా చెప్పుకుంటు పోతే దేశంలో ఎక్కడ మహిళలకు రక్షణ లేదని చెప్పాలి.మహిళలకు కనీస వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాట్యూటి,ఈఎస్ఐ, పి ఎఫ్, లాంటి సౌకర్యాలు లేవు కావున మహిళలకు సాధికారిక సాధించాలన్న సమానత్వం రావాలన్నా ప్రభుత్వ ఆలోచన విధానాలలో మార్పు రావాలి మహిళా హక్కులు చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి అని ఈ సదస్సు సందర్భంగా వక్తలు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ, వై. శాంతి కుమారి, యం. సునీత, ఐద్వా నాయుకులు రెడ్డి లక్ష్మి, పార్వతి, మరియు శ్రామిక మహిళలు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక

పార్వతీపురం, మార్చి 5, మేజర్ న్యూస్ :

ఏపీ ఎన్జీవో భవనంలో ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్స్ అసోసియేషన్ పార్వతీపురం శాఖ నూతన కావ్యవర్గ ఎన్నిక రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంటు ఎ.తిరుపతిబాబు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. దీనికి విజయనగరంజిల్లా అధ్యక్షులు కె. ఎన్. అప్పలనాయుడు, అనకాపల్లి జిల్లా కార్య దర్శి యమ్ శంకరరావు, రాష్ట్ర పూర్వ అధ్య క్షులు కె.వా. వెంకటేశ్వరరావు పరిశీలకులు గా హాజరయ్యారు. సభాధ్యక్షులుగా ఏపీ ఎన్జీవో పార్వతీపురం అధ్యక్షులు జివి ఆర్ఎస్ కిషోర్ వ్యవహరించారు.అలాగే ఈరోజు జరిగిన నూతన కార్యవర్గం ఎంపిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అర్జీలు స్వీకరణలో వినతులు అందజేసిన టిడిపి నాయకులు

-టిడిపి కేంద్ర కార్యాలయంలో వినతులు అందించిన టిడిపి నాయకులు - వినతులు అందజేసిన టిడిపి కన్వీనర్ మధు,పురుషోత్తం నాయుడు,అంబటి రాంబాబు -లింక్ రహదారులు మెరుగు పరిచేందుకు నిధులు మంజూరు చేయాలి -తోటపల్లి,జంఝావతి, కాలువలపై ఎత్తిపోతల పథకాలు నిర్మించాలి - పలు గ్రామాల పొలాలకు ఎత్తి పోతల పథకాలు ద్వారా సాగు నీరందించాలి

గరుగుబిల్లి,మార్చి5, మేజర్ న్యూస్:

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యా లయంలో నిర్వహించిన అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో మండలం లోని పలు సమస్యలు పరిష్కారం కోరుతూ బుధవారం మండల తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావుతో పాటు టిడిపి నాయకులు వినతులు అందజేశారు.ఈమేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు వెళ్లే లింక్ రహదారులు మరమ్మతులకు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారని ఈమేరకు రహదారులు మెరుగుపరిచేందుకు నిధులు మంజూరు చేయాలని మధు సూదనరావుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పురుషోత్తము నాయుడు, అంబటి తవిటి నాయు డు(రాంబాబు)లు వినతి పత్రాలను అందజేశారు. అదేవిధంగా తోటపల్లి మరియు, జంఝావతి, ఆయకట్టు భూములకు ఎత్తిపోతల పథకాలు ద్వారా సాగునీరు అందించాలని కోరారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సుమారు 60 ముస్లిం కుటుంబాలు వారు ఉన్నారని వారికి స్మశాన వాటిక ఏర్పాటు నిమిత్తం స్థలం కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని తెలియజేశారు. సమ స్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మధుసూదనరావు తదితరులు కోరారు.ఈకార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

-5వ తరగతి ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సంధ్యారాణి వెల్లడి -వచ్చేనెల 6వ తేదీలోగా దరఖాస్తు లు ఆన్ లైన్ లో చేసుకోవాలి

గరుగుబిల్లి, మార్చి5, మేజర్ న్యూస్:

మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదవ తరగతి మరియు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సంధ్యారాణి తెలిపారు. 5 మరియు ఇంటర్ లో ప్రవేశాల కోసం వచ్చే నెల ఆరవ తేదీలోగా హెచ్ టి టి పి ఎస్://ఏపీ బి ఆర్ ఏ జి సి ఇ టి. ఏ పి సిఎఫ్ ఎస్ ఎస్ ఇన్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసు కోవాల్సి ఉందని ప్రిన్సిపాల్ సంధ్యారాణి వెల్లడించా రు. ఐదవ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులు వయస్సు 2012 సెప్టెం బరు ఒకటి నుండి 2016 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలని పేర్కొ న్నారు.అదేవిధంగా బి సి,ఓసి, బి సి-సి కేటగిరీలకు చెందిన విద్యా ర్థులు 2014 సెప్టెంబర్ 1 నుండి 2016 ఆగస్టు 31మధ్య జన్మించి ఉండాలని చెప్పారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదా యం లక్షరూపాయలు మించ కూడ దని తెలిపారు.

రేపు 11కేవి గ్రేయహౌండ్స్ ఫీడర్ లైన్ మీద మరమత్తులు నిమిత్తం విద్యుత్ అంతరాయం

భీమునిపట్నం, మార్చి 05, మేజర్ న్యూస్ :

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం ఆదేశాల మేరకు రేపు 07.03.2005 శుక్రవారం 11కేవీ గ్రేయహౌండ్స్ ఫీడర్ మీద మరమ్మత్తులు మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 15.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని భీమిలి ఎ. ఇ. సకరయ్య బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు. తిమ్మాపురం విలేజ్ మరియు తిమ్మాపురం కలాల్లు మరియు మంగమారిపేట హేటచెరీస్ గల ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగును. కావున విద్యుత్ వినియోగ దారులు మాతో సహకరించవలసిందిగా కోరుచున్నా మని ఎ. ఇ. తెలిపారు.

శోభాయమానంగా మహిళా దినోత్సవం

-రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పార్వతీపురం, మార్చి 5, మేజర్ న్యూస్ :

రాష్ట్రంలో శోభాయమానంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జిల్లా అధికారులను ఆదేశించారు. మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అధికారులతో బుధవారం విజయవాడ నుంచి ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించాలని అధికారులకు ఆమె దిశా నిర్దేశం చేసారు. ఈ వేడుకలకు మహిళా మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు ఇతర ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారంతో ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న రక్షణ, భద్రత, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. వేదిక వద్ద వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటుచేయాలని, వివిధ రంగాల్లో రాణించిన మహిళలను గుర్తించి, వారిని సత్కరించాలని తెలిపారు. మహిళా లబ్దిదారులను ఎంపిక చేసి రుణాలు, బ్యాంకు లింకేజీల చెక్కులు, ఉపకరణాలను పంపిణీ చేయాలని సూచించారు. వేదిక శోభాయమానంగా ఉండాలని, ఉత్సవాన్ని తలపించేలా కనిపించాలని అన్నారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి వివరించారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సమావేశం అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వీలుగా వేదికను సిద్ధం చేయాలని అన్నారు. ఆహ్వాన పత్రికలను ముద్రించి మంత్రులు, ప్రజాప్రతినిధులను, అధికారులను ఆహ్వానించాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ముందస్తు సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. మహిళా పారిశ్రామిక వేత్తలు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన నారీమణులకు సత్కారం చేయాలని అన్నారు. వేదిక వద్ద వివిధ రకాల స్టాళ్లతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ తిలకించేలా డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వేదికపై బ్యాక్ డ్రాప్ అందంగా ఉండాలని, మహిళా లబ్దిదారులను గుర్తించి వారికి రుణాలు, బ్యాంకు లింకేజీలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో విద్యార్థులు, మహిళల కొరకు చేపడుతున్న కార్యక్రమాలను అందరికి వివరించాలని, ముఖ్యంగా అనీమియా నివారణ కొరకు జిల్లాలో చేపడుతున్న సప్లిమెంటరీ న్యూట్రీ కిట్లు పంపిణీ, గర్భిణీలపై కనబరుస్తున్న ప్రత్యేక శ్రద్ధ, విద్యా, వైద్య, నైపుణ్య రంగంలో మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను అందరికి అర్థమయ్యేలా తెలియ జేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి.కనకదుర్గ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు పథక సంచాలకులు సుధారాణి, వై.సత్యంనాయుడు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ యం.వి.కరుణాకర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారి డా.టి జగన్మోహన రావు, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఆర్ పేటలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు

-గర్భిణీలు,బాలింతలు,విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి - కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి గొట్టాపు సుగుణకుమారి

-అంగన్వాడి కేంద్రంలో సామూహిక సీమంతాలు - పెదగుడబ,గరుగుబిల్లి సెక్టార్ల సూపర్వైజర్ రౌతు లక్ష్మి...

గరుగుబిల్లి, మార్చి5, మేజర్ న్యూస్:

మండల%శీ%లోని పెదగుడబ పంచాయ తీ పరిధిలోని సన్యాసిరాజుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమమును నిర్వ హించారు. సామూహిక సీమంతాలు కార్యక్రమంలో కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి, పెదగుడబ ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి అంగన్వాడి వర్కర్లు తదితరులు గర్భిణీస్త్రీలకు గాజులు, జాకెట్టు ముక్కలు, పళ్ళు, స్వీట్లు, అంద జేశారు. అదే విధముగా పిల్లల ఎత్తు బరువులను తూకం వేసి పరిశీలిం చారు.అనంతరం పి ఓ సుగుణ కుమారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సంబంధించి పోషకాహార లోపం మరియు రక్తహీన తతో బాధపడ కుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాలతో కూడిన బలవర్ధకమైన పోషకాహారమును అందించడం జరుగుతుందని పేర్కొ న్నారు.ఈకార్యక్రమములో సూప ర్వైజర్ రౌతు లక్ష్మి ,అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐతమ్ లో అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ స్థాయి గోకార్టింగ్ పోటీలు

టెక్కలి మేజర్ న్యూస్: 05

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా జాతీయ స్థాయి గోకార్టింగ్ సీజన్-2 పోటీలను బుదవారం హైదరాబాదుకు చెందిన డీప్ లూప్ టెక్నాలజీ సిఈఓ సూర్య ప్రకాష్ కుసుమంచి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యఅతిదిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఆటోమొబైల్ రంగంలో నూతన సాంకేతిక ఆవిష్కరణలు చేసిన వారందరికీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. కేవలం పోటీలకు పరిమితం కాకుండా ఆటోమొబైల్ ఆవిష్కరణలను ఉత్పత్తి వైపు తీసుకెళ్లి ఆటోమొబైల్ పరిశ్రమ స్థాపనకు కృషిచేస్తూ గొప్ప వాణిజ్య, వ్యాపార వర్తకులుగా ఎదిగి వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి పోటీలు నిర్వహించిన ఐతమ్కు తమిళనాడు, తెలంగాణా, ఒడిస్సాతో పాటు ఆంధ్రప్రదేశ్కు చెందిన సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులు హాజరు కావడం అభినందనీయమన్నారు. ఐతమ్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావులు మాట్లాడుతూ జాతీయ స్థాయి గోకార్టింగ్ పోటీలను ఐతమ్ యాజమాన్యం రెండవ సారి నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్దుల ప్రతిభను సమాజం దృష్టికి తీసుకువెల్లడమే ప్రధాన ధ్యేయంగా విద్యార్దలను ప్రోత్సహిస్తూ పలు అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు వారు చెప్పారు. ఈ ప్రారంభోత్సవంలో గోకార్టింగ్ కన్వీనర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ 16 బృందాలు పాల్గొని వారి ప్రతిభను పరీక్షించుకోనున్నా రన్నారు. కో-కన్వీనర్లు డీన్ డాక్టర్ డి. శ్రీరాములు, ఈసిఈ హెచ్చుడి డాక్టర్ వి.అశోక్కుమార్, సిఎస్ ఈ హెచ్చుడి డాక్టర్ వై.రమేష్, ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘువీర్ దొంటి కురి టి, విద్యార్థి కన్వీనర్లు పి.ఉదయ్కుమార్, బి.సాయి సాకేత్లు, పలు రాష్ట్రాల నుండి వచ్చిన గోకార్టి ంగ్ పోటీదారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు ఘన సన్మానం

టెక్కలి మేజర్ న్యూస్:05

ఇటీవల శ్రీకాకుళం జిల్లా నుండి నలుగురు సభ్యులు రాష్ట్ర కౌన్సిల్ కు ఎన్నికైన సందర్భంగా టెక్కలిలో స్థానిక ఎన్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా టెక్కలి ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాలు అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డివి వివేకానంద, రాష్ట్ర సామ్నా అధ్యక్షులు మరియు ఐజేయూ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ మాట్లాడుతూ సమాజంలో పోలీసుల కంటే జర్నలిస్టులు అధికంగా ఇన్వెస్టిగేషన్ చేస్తారని అన్నారు. ప్రతి రిపోర్టర్లు తప్పనిసరిగా జరిగిన సంఘటనలు వివరాలను అధికారులకు అడిగి వాస్తవ వార్తలు రాస్తే ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించవచ్చని అన్నారు. అలాగే ప్రతి ఒక్క జర్నలిస్టు కూడా కలిసికట్టుగా పనిచేస్తే ఎలాంటి సమస్యనైనా నేలదొక్కొచ్చని అన్నారు. డివి వివేకానంద మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టులు కలిసికట్టుగా పనిచేస్తే ఇలాంటి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మరియు ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. సామాజిక ప్రగతిలో మీడియా పాత్ర చాలా కీలకమని ప్రశంసించారు. జర్నలిస్టుల పట్ల కక్ష సాధింపుతో ఎవరైనా వ్యవహరిస్తే న్యాయ సహాయానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఎంతో గౌరవం కలిగిన టెక్కలి ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణానికి తమ శాఖ తరపున సహకారం అందిస్తామన్నారు. అనంతరం నల్లి ధర్మారావు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛ అంటే, యాజమాన్యాల స్వేచ్ఛ కాదని, రాజ్యాంగ పరిధిలో భావ ప్రకటన స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగానికి, చట్టాలకు ఎవరూ అతీతులు కాదని చెబుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణలో మీడియా పాత్రను మిగిలిన వ్యవస్థలో గౌరవించాలని కోరారు. మీడియాకు వన్నె తెచ్చే వృత్తి విలువలే అని కొనియాడారు. అనంతరం ఇటీవలే ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్కు ఎన్నికైన బెండి నర్సింగరావు, గుడిమెట్ల శ్రీనివాసరావు, కొంచాడా రవిశంకర్, ఎంవి మల్లేశ్వరరావు లను దుస్సాలువతో ఘనంగా సత్కరించి, టెక్కలి ప్రెస్ క్లబ్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు, విశాలాంధ్ర విశాఖపట్నం బ్రాంచ్ మేనేజర్ ననపాల నరసింహులు, యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్, కార్యదర్శి ననపల రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, కార్యదర్శి వాసు, సామ్నా జిల్లా అధ్యక్షులు చిన్నారావు, కార్యదర్శి నవ చైతన్య, టెక్కలి ప్రెస్ క్లబ్ సభ్యులు, ఇతర మండలాల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

జీడిపిక్కలను క్వింటాకు 20వేలు ప్రకటించి కొనుగోలు చేయాలి.

-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 5, (మేజర్ న్యూస్).

జీడిమామిడి పిక్కలను ప్రభుత్వం క్వింటాకు 20వేల రూపాయలు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు బుధవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ,పార్వతీపురం మన్యం జిల్లాలో సాగు అవుతున్న పంటల్లో జీడి మామిడి పంట కీలకమైనదని, సుమారు లక్ష ఎకరాలలో సాగు అవుతు గిరిజన, రైతులకు ప్రధాన జీవన ఆధారపంట అన్నారు. జీడి మామిడి పంట సేకరణకు కావలసిన ప్రభుత్వం విధానం సరిగా లేకపోవడంతో మద్దతుధర రాక గిరిజన, రైతులు దళారుల దోపిడీకి గురవుతూ నష్టపోతున్నారనీ అన్నారు.ఈ పంట ప్రారంభంలో జీడి పిక్క కేజి ?150 లకు కొనుగోలు చేసేవారని అన్నారు. ప్రస్తుతం ఆ ధర నేడు లేదన్నారు. ఈ నేపద్యంలో ప్రభుత్వం జీడి మామిడి పంటకు మద్ద ధర కల్పించి గిరిజన,రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు తమ సంఘంల ప్రధాన డిమాండ్ లు:జీడి మామిడి పంటకు క్వింటాకు 20 వేల రూపాయలు మద్దతు ప్రకటించాలి. మిగతా పంటల వలె రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలి.జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్లను,ఉపపుత్పత్తుల సంస్థలను ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. జీడి పరిశోధనా కేంద్రాలను ప్రాంతాలవారిగా ఏర్పాటు చేసి నాణ్యమైన అధికదిగుబడును ఇచ్చే మొక్కలను అందించాలి. జీడి మామిడి రైతులకు టార్పాన్ లను,ఆధునిక యంత్రం పరికరాలను ఉచితంగా సరఫరా చేయాలి.జీడి మామిడి పంటకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి కూలీల సమస్యను పరిష్కరించాలి. జీడి మామిడి పంట పంటకు మద్దతు ధరలు కొరకు ఈనెల 10 న పీ.లేవీడీ సమీపంలో ఉన్న రబ్బర్ తోటలో జరుగుతున్న జిల్లా సదస్సుకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు వస్తున్నారని ఈ మేరకు ఏజెన్సీ లో ఉన్న జీడి మామిడి రైతులు పెద్ద ఎత్తున హాజరై సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పువ్వుల ప్రసాద్, మండంగి సింగన్న, రామ్మూర్తి తాతారావు,గరుగుదల్లి సూరయ్య, గుజ్జ జనార్ధన తదితరులు ఉన్నారు.

సమయానికి గిరిజన సంక్షేమ వసతి గృహాలు, డిఆర్ డిపోలకు సరుకులను అందజేయాలి.

-జిల్లా పౌర సరఫరాల శాఖ ఇన్చార్జి మేనేజర్ రామచంద్ర రెడ్డి.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 5, (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం గిరిజన సహకార సంస్థ గోదాములను జిల్లా పౌరసరఫరాల శాఖ (పిడిఎస్) ఇంచార్జ్ అధికారి రామచంద్ర రెడ్డి బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాములో బియ్యం నిల్వలు పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. సమయానికి ప్రజలకు, వసతి గృహాలకు బియ్యం సరఫరా అయ్యేటట్లు చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిసిసి బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ రావు, గోదాము సూపరిండెంట్ సాంబశివరావు ఉన్నారు.

నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పి రామ్మోహన్ రావు వర్ధంతి

పాలకొండ, మేజర్ న్యూస్

కార్యక్రమాన్ని స్థానిక యూనియన్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఏపీఎస్ఆర్టీసీలో ఎస్ బి టి ,ఎస్ ఆర్ బి ఎస్ మరియు సంస్థలో ఆటోమేటిక్ డిఏ లను కల్పించే విధంగా అప్పటి మేనేజ్మెంట్ సర్క్యులర్ ఇప్పించిన ఘనత ఆయనదని గుర్తు చేసుకున్నారు . మరియు అటు సంస్థ మనుగాడ ఉంటేనే కార్మిక సంక్షేమం ఉంటాదని చెప్పినటువంటి ఏకైక నాయకుడు స్వర్గీయ రామ్మోహన్ రావు గారిని స్మరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డిపో సిసిఎస్ డెలిగేట్ ఎం వైకుంఠం మరియు సీనియర్ నాయకులు బి ఎల్ నారాయణ. వై నిలయ. కే బుడ్డయ్య. ఎం వి నాయుడు. ఎస్ డి నాయుడు మరియు డిపో వైర్మన్ మజ్జి సుబ్బారావు గ్యారేజ్ కార్యదర్శి విజయరాం మరియు డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎస్ టి రావు. వావిలపల్లి రాజేష్ పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

-డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారా ణి

పార్వతిపురం రూరల్ మార్చి 5 (మేజర్ న్యూస్):

మహిళా సంఘాల బలోపేతం వారి పూర్తి సమాచారం ఆన్లైన్లో పొందుపరిచేందుకు ప్రభుత్వం ఇస్తున్న లోకోస్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని దానిపై పూర్తి అవగాహన సాధించాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి అన్నారు. స్థానిక మండల సమీక్ష కార్యాలయంలో జరుగుతున్న లోకోస్ శిక్షణ కార్యక్రమాన్ని రెండవ రోజు అయినా బుధవారం ఆమె సందర్శించారు. గరుగుబిల్లి ,కోమరా డ, పార్వతీపురం విఓ ఏ లకు లోకోస్ అప్ పై శిక్షణ తరగతులు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో సంఘాల లావాదేవీలు , అప్పు లు పొదుపు లు లోను వివరాలు అన్ని కూడా ప్రతి సభ్యులు మరియ సంఘాల గ్రామ సంఘాల వివరాలు సక్రమంగా నమోదు చెయ్యేలి అని, ఈ ఆన్లైన్ ప్రక్రియ మార్చి30 నాటికి పూర్తి చేసి ఉండాలి అన్నారు. డీపీఎం ఫైనాన్స్ అప్పారావు %ఖజూఎ ఱఎ% సింహాచలం , ఏటీఎం బలగ సన్నీ బాబు,విఓ ఏ లు సీసీ రిసోసర్స్ పర్సన్స్ హాజరయ్యారు

గ్రామ సచివాలయాలు కుదించేందుకు ప్రభుత్వం నిర్ణయం

-వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నతాధికారులు ఆదేశం - ప్రతిపాదనలు తయారు చేస్తున్న మండల అధికారులు - జనాభా ప్రాతిపదికన సచివాలయాల కుదింపు -అదనపు సిబ్బందిని ఇతర శాఖలో సర్దుబాటు చేయాలని నిర్ణయం

గరుగుబిల్లి,మార్చి5,మేజర్ న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచి వాల యాలను కుదించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా మండలాల్లో జనాభా ప్రాతిపదికన రెండు మూడు సచివాలయాలను ఒక సచివాలయం లో కలపనున్నారు. గ్రామ సచివాల యాల్లో అవసరానికి మించి ఉన్న సిబ్బందిని ఇతర శాఖ ల్లో సర్దుబాటు చేసే దిశగా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు అయిన సచివాలయాలను కొనసాగి స్తూనే సిబ్బంది సేవల విషయంలో మాత్రం ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అవసర మైన మేరకు సిబ్బంది సేవలు వినియోగించు కుంటూ మిగిలిన సిబ్బందిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేయాలనే నిర్ణ యానికి ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోంది. గ్రామ సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఇరిగేషన్ శాఖలో ఏఈలుగా సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించి నట్లు సమా చారం. గ్రామ సచివాల యాలు కుదింపు జరిగితే గరుగుబిల్లి మండలానికి సంబంధించి ప్రస్తుతం ఉన్న సచివాలయాల్లో ఆరు సచి వాలయాలు కింద కుదించనున్నారు. ఇందుకు సంబంధించి మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయం అధికారులు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణముగా ఏ ఏ సచివాల యాల్లో మిగిలిన సచివాల యాలను కలపాలి అనే అంశముపై తుది జాబితాను తయారు చేయను న్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే ఒక్కొక్కరు రూ.10వేలు చొప్పున జరిమానా

-పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్

పార్వతీపురం, మార్చి 5, మేజర్ న్యూస్ :

మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతమవుతున్న పోలీసు తనిఖీలు చేపడుతున్నామని జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మద్యం సేవించి పట్టుబడితే రూ.10 వేలు జరిమానా లేదా న్యాయస్థానం లో జైలుశిక్ష విధిస్థామన్నారు. రెండు రోజుల్లో 14మందిపై నమోదైన డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.1.40 లక్షలు జరిమానాగా 14మంది వాహనదారులను చెల్లించరన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడితే.. నేరాన్ని న్యాయ స్థానాలు తీవ్రంగా పరిగణించి, ఇటీవల కాలంలో వాహనదారులు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధిస్తున్నారని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మార్చ్ 05నతెలిపారు. జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీవాహనదారులను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాలతో పార్వతీపురం టౌన్ సిఐ ఆధ్వర్యంలో టౌన్ పోలీసులు మార్చ్ 04, 05 తేదీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో రెండు రోజులలో 14మంది మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ పోలీసులకుపట్టుబడ్డారన్నారు. వీరిని పార్వతీపురం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపర్చగా, ఎ.జె.ఎఫ్.సి.ఎం. మెజిస్ట్రేట్ శ్రీమతి సౌమ్య జోషిని గారు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ. 1.40 లక్షలను జరిమానాగా విధించారని, రెండోసారి మద్యం సేవించి వాహనం నడిపి దొరికినట్లయితే మూడు నెలలు జైలు శిక్ష విధించబడుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

సాటి కళాకారుడు కుటుంబానికి తమ వంతు భరోసా

-ఈవెంట్ మేనేజర్లు, కళాకారులు అందించిన తమ వంతు సాయం.- సత్యనారాయణ పండిట్ కుటుంబానికి ఆర్థిక సహాయం.

నరసన్నపేట మార్చి 5 మేజర్ న్యూస్ :

నరసన్నపేట గాంధీనగర్ 4వ వీధిలో నివాసం ఉంటున్న మెజీషియన్ కళాకారుడు పండిట్ సత్యనారాయణ గత నెల 23వ తేదీన గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం వల్ల ఆ కుటుంబానికి శ్రీకాకుళం జిల్లా కళాకారులు,ఈవెంట్ మేనేజర్లు తమ వంతు సహాయముగా 72, 600 రూపాయలను బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ మేనేజర్లు కళాకారులు పాల్గొన్నారు. సాటి కళాకారుడు కుటుంబానికి అండగా ఉండేందుకు కళాకారులు తమకు తోచిన అందించేందుకు సమకూర్చేందుకు చాలా శ్రమపడి ఒక కళాకారుని కుటుంబానికి సహాయం చెయ్యడం హర్షించదగ్గ విషయం.ఒక కళాకారుడు కుటుంబానికి ఎంతో మంది స్పందించి ఎంతో సహాయం చేసినప్పుడు కలిగే అనుభూతి మాటల్లో చెప్పలేనిది. ఈరోజు చేసిన కార్యక్రమం ఒక కళాకారుడికి తోడుగా ఎంతో మంది కళాకారులు ఈవెంట్ మేనేజర్లు ఉన్నారు అని చెప్పడానికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కళాకారులు సంక్షేమ సంఘం మరియు శ్రీకాకుళం జిల్లా ఈవెంట్ మేనేజర్ లు పాల్గొన్నారు.

మంత్రి అచ్చం నాయుడు యుటిఎఫ్ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి.

డుంబ్రిగుడ,మార్చి05, మేజర్ న్యూ-

ఉత్తరాంధ్ర శాసన మండలి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల సందర్భంగా గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు యుటిఎఫ్ సంఘానికి పార్టీల రంగులు పూయడం సరికాదని సంఘం జిల్లా అధ్యక్షుడు వి మహేశ్వరరావు ఖండించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ మద్దతుతో పోటీలో దిగిన పాకలపాటి రఘువర్మను ఉపాధ్యాయులు ఓడించడాన్ని జీర్ణించుకోలేని మంత్రి ఒక ఉపాధ్యాయ సంఘానికి పార్టీల రంగులు పులమడం తగదన్నారు. పేదలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ఆశ దీపం సర్కారు బడి ఆ సర్కారు బడి కాపాడుకోవడమే లక్ష్యంగా చేసుకొని పల్లె నుండి పట్టణం వరకు బలమైన నిర్మాణం గల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘాన్ని పార్టీలకు అంటగట్టడం ఎంత మాత్రం సరికాదన్నారు. పాకలపాటి రఘువర్మ ఓటమికి ప్రభుత్వం గతంలో విధానాలు విద్యా రంగంలో కొనసాగింపే కారణమని ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ బాలకృష్ణ,కె. రాజారావులు పాల్గొన్నారు.

40 మందికి ఉచిత వైద్య సేవలు

కొత్తవలస మార్చ్ 5 మేజర్ న్యూస్.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మింది వలస గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్స్ ప్రోగ్రాం లో భాగంగా 40 మందికి తనిఖీలు చేసిఉచిత వైద్య సేవలు అందించినట్లు వైద్య అధికారి డాక్టర్ సీతామహాలక్ష్మి ప్రకటన లో తెలిపారు. గ్రామంలోని రామాలయం వద్ద ఉచిత ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా సుమారు 40 మందికి బిపి.షుగర్. కీళ్ల నొప్పులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు.ఇందులో నలుగురు గర్భిణీలకు తనిఖీలు నిర్వహించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రతి ఒక్కరు కూడా వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. పండ్లు పాలు గుడ్లు. రాగి మాల్టు. దానిమ్మ పండ్లు తింటే రక్తహీనత రాకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి భానుజా. ఆశాలు చిన్న తల్లి . సుబ్బలక్ష్మి. 104 సిబ్బంది సంతోష్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నాతవరం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ .

నర్సీపట్నం మార్చి 5 మేజర్ న్యూస్:

అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ నాతవరం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై ఎస్సై శ్రీ చింతల భీమరాజు కి అవసరమైన సూచనలు చేసారుల స్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసి ఉంచిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకుని, వాటికి సంబంధించిన కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు. అలాగే, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే, గంజాయి అక్రమ రవాణా సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా సమాచారం అందించాలనే విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన: సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పోలీసులు తరచూ పర్యటించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నాతవరం పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి, భవనం నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. స్టేషన్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారి తో పాటు నాతవరం ఎస్సై చింతల భీమరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చౌడువాడ అంగనవాడి సెంటర్లు లో గర్భిణీలకు సామూహిక సీమంతాలు.

కె.కోటపాడు, మార్చి 5 (మేజర్ న్యూస్)

తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే గర్భిణీలు పౌష్టికా హారం తీసుకోవాలని కే కోటపాడు ఐసిడిఎస్ సిడిపిఓ మంగతాయారు అన్నారు. జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని మేజర్ పంచాయతీ చౌడువాడ గ్రామంలో బుధవారం ఉదయం యునైటెడ్ వే ముంబై అంకుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలను జరిపారు. సంస్థ డిప్యూటీ మేనేజర్ డార్జిల, సిడిపిఓ మంగతాయారు పాల్గొని, స్వచ్ఛంద సంస్థ సమకూర్చిన పండ్లు పౌష్టికాహార కిట్లు గర్భిణీ లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఎల్ బి సుశీల, రాములమ్మ, కళ్యాణి, అంగనవాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులను,రైతులను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

మార్చి 5 మేజర్ న్యూస్:

ఆర్డీవో కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా..లి నర్సీపట్నం మార్చి 5 మేజర్ న్యూస్: నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీలతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆఫీసులో డి.టీ.గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు,వెలుగుల అర్జునరావు, మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో రైతాంగానికి, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి, వ్యవసాయ కార్మికులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరం అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు 700/- రూపాయలు కూలీ ఇవ్వాలని, ఉపాధి పని యంత్రాలతో కాకుండా మనుషులతో చేయించాలని, వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. ఎండాకాలంలో ఉపాధి హామీ కూలీలకు టెంట్లు, నీళ్లు,మజ్జిగ మెడికల్ కిట్లు సదుపాయం కల్పించాలని,50సంవత్సరాలు నిండిన,వృద్ధులైన వ్యవసాయ కార్మికులకు 5000/-రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, నల్లబిల్లి శ్రీరామ్ మూర్తి ఎం భాస్కరరావు, రైతు సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మర్రి బాబులు,మేకా సత్యనారాయణ,డి. రాంబాబు ఎల్వి రమణ,శెట్టి పైడియ్య, ఆదిరెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ కార్మికులకు ఆరు వారాల బకాయి వేతనాలు చెల్లించాలి

మునగపాక . మార్చ్ 5 మేజర్ న్యూస్

మండలంలో ఉపాధి హామీ కార్మికులు బకాయి పడ్డ ఆరు వారాల వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం గని శెట్టి మండలంలో వెంకటాపురం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులు తో పని ప్రాంతంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ ఆరువారాలగా పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రతి వారం వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని, తట్టకీ పారకి గుణపాంకి డబ్బులు చెల్లించాలని, మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు ఉంచాలని డిమాండ్ చేశారు. రోజుకి వేతనం 600 రూపాయలు చెల్లించాలని అన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గని శెట్టి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఉపాధి హామీ కార్మికులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పసుపు రెడ్డి నర్సింగరావు, కడియం పద్మ, పి గోవిందమ్మ, జి నాగమణి, ఎస్ రాము, సిహెచ్. ఆదమ్మ తదితరులు పాల్గొన్నారు

నేడే గీత కార్మికుల మద్యం దుకాణాలకు డ్రా

శ్రీకాకుళం, మార్చి 05, మేజర్ న్యూస్:

శ్రీకాకుళం జిల్లాలో 2024-26 సంవసత్సరం నకు గాను నూతన మద్యం పాలసీలో భాగంగా గీత కులాల వారికీ 10% మద్యం దుఖాణాలు కేటాయించ బడినవి. అందులో బాగంగా శ్రీకాకుళం జిల్లాలో గీత కులాల వారికీ కేటాయించిన (10%) అనగా 16 మద్యం దుఖానాలకు గాను 166 దరఖాస్తులు మరియు సొండి కులాల వారికీ కేటాయించిన 2 మద్యం దుఖానాలకు గాను 37 ధరఖాస్తులు, మొత్తం 18 మద్యం దుఖానాలకు గాను 203 ధరఖాస్తులు ఆన్ లైన్ లో, హైబ్రిడ్ పద్ధతి మరియు అఫ్ లైన్ పద్ధతి ద్వారా నిర్ధారించిన తేది 08-02-2025 వరకు స్వీకరించటం జరిగినది. గతంలో తెలుపబడినట్లుగా డ్రా తీయబడు తేది 10-02-2025 గా నిర్ణయిం చబడినది, ఎలక్షన్ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ వలన డ్రా తీయబడు తేది కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ %ఉ% ఎక్సైజ్ శాఖ, విజయవాడ వారి ఉత్తర్వులు మేరకు వాయుద వేయటం జరిగినది. ఎలక్షన్ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ తేది 04-03-2025 తో ముగియుడం వలన వాయిద వేయుబడిన మద్యం దుఖానాలకు రేపు అనగా తే 06-03-2025 ది న ఉదయం 10.00 గంటలకు అంబేద్కర్ ఆడిటోరియం, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు శ్రీకాకుళం నందు లాటరీ(డ్రా) తీయబడును, కావున ధరఖాస్తు దారులు అందరూ కుల ధ్రువికరణ, నివాస ధ్రువీకరణ పత్రాలు(కేస్ట్ %ఉ% నేటివిటి సర్టిఫికెట్స్), ఎంట్రీ పాసు మరియు ఆధారకార్డ్ తీసుకొని ఉదయం 09.00 గంటలకు హాజరు కాగలరని తెలియు జేయుడం అయినది.

పి -4 సర్వే నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలి ఎండిఓ కే. వెంకన్న బాబు

రావికమతం మార్చి 5 మేజర్ న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం ఉగాది సందర్భంగా ప్రారంభించనున్న పేదరిక నిర్మూలన పథకం కోసం పి -4 సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎండిఓ కే. వెంకన్న బాబు ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి-4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) తో అట్టడుగులో ఉన్న పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిదని తెలిపారు. దీనికోసం ప్రతి సచివాలయ పరిధిలో అట్టడుగులు ఉన్న 20 కుటుంబాల ను ఈనెల 18 లోగా గుర్తించాలని చెప్పారు. సచివాలయ సిబ్బంది నిష్పక్షపాతకంగా ఇటువంటి రాజకీయాలకు ప్రలోభాలు కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన సూచికల ఆధారంగా పేదలను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్డెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు అండగా డా.కంచర్ల

- అసోసియేషన్ లోగో ఆవిష్కరణలో సిపి శంఖబ్రతబాగ్చీ

ఆరిలోవ, మార్చి 5, మేజర్ న్యూస్

వర్కింగ్ జర్నలిస్టులకు సంక్షేమ వెన్నుముఖగా కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెబ్ల్యూజెడబ్ల్యూఏ) దేశంలోనే గుర్తింపు పొందాలని విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ ఆకాంక్షించారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డా. కంచర్ల అచ్యుతరావుతో కలిసి ఆయన కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపీ మాట్లాడుతూ ఆర్థిక రాజధాని విశాఖలో మంచి లక్ష్యంతో జర్నలిస్టులకు అత్యంత విలువైన సంక్షేమం చేయడానికి డా.కంచర్ల అచ్యుతరావులాంటి వ్యక్తి ఆధ్వర్యంలో ఒక జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రారంభం కావడం శుభపరిణామం అన్నారు. అనంతరం కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డా. కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ జర్నలిస్టులు, మీడియా అంటే తనకు ఆది నుంచి ఎంతో అభిమానమని.. తన జీవితంలో అగ్రభాగం జర్నలిస్టులకు సంక్షేమం చేయడమే ప్రధాన లక్ష్యంగా మారిపోయిందన్నారు. ప్రధాన హామీలతో కూడిన బ్రోచర్ ను కూడా అందించారు. అనంతరం అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డా.కంచర్ల అచ్యుతరావు సిపిని ఘనంగా సత్కరించారు. సీనియర్ జర్నలిస్టులు ఇతర కార్యవర్గ సభ్యులు ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు నాగు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

రోజారాణికి అండగా వాసుపల్లి రూ.10,000 ఆర్థిక సాయం

- కూటమిదంతా ఫెయిల్యూర్ పాలన...- టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు తమదని చెప్పుకోవడం సిగ్గుచేటు..- దక్షిణ వైసీపీ సమన్వయకర్త గణేష్ కుమార్

విశాఖపట్నం, మార్చి 5, మేజర్ న్యూస్

విశాఖ జిల్లా ఫైర్ బ్రాండ్ రోజాగా పిలవబడే వైఎస్ఆర్సిపి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి రోజా రాణి కి వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. సోషల్ మీడియా లో జరగుతున్న దుష్ప్రచారంపై వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రోజారాణి తన గోడును వైఎస్ఆర్సిపి దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కి విన్నవించుకున్నారు. అశీలమెట్ట కార్యాలయంలో బుధవారం ఉదయం వాసుపల్లి గణేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నేతలపై కక్షపూరితంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారన్నారు. రోజా రాణిపై అనుచిత వ్యాఖ్యలతోపాటు, మహిళా అని చూడకుండా న్యూడ్ ఫోటోలు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్న మైకంలో ఎవరైనా సరే నాయకులు మాట్లాడతారని, దానిని కక్షపూరితంగా వ్యవహరించి ఈ విధంగా దిగజారడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయంలో అందరూ డబ్బులు ఉన్నవాళ్లే రారని, నాయకత్వ లక్షణాలు ఉన్నవాళ్లు ప్రజాసేవకే వస్తారన్నారు. నిజమైన ప్రజాసేవకే వచ్చిన తమ నేతలకు పార్టీతోపాటు తాను ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నేడు జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్లోనేతొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత మొదలయ్యిందో తేలిపోయిందన్నారు. దానిని కప్పిపుచ్చుకోవడానికి జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కూడా గెలిచిన అభ్యర్థి కూడా తమ మద్దతు వల్లే గెలిచారని కూటమి నేతలు ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదమన్నారు. అధికారం ఉందని ప్రజల పక్షాన నిలబడుతున్న వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు అరెస్టులకు పూనుకుంటున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా ప్రజల సమస్యలు, సంక్షేమంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కార్యక్రమంలోవైస్సార్సీపీ విశాఖ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సకలబత్తుల ప్రసాద్, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబుత్తుల రమేష్,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, భాను, సౌత్ యువజన విభాగం అధ్యక్షులు తాడి రవితేజ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, సోషల్ మీడియా అధ్యక్షులు భేవర మహేష్, కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు అప్పారావు, చింతకాయల వాసు, చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు పేరు ఖరారు చేసినందుకు నీలపు శంకర్ రెడ్డి హర్షం

భీమునిపట్నం, మార్చి 05, మేజర్ న్యూస్ :

శాసన సభ్యుల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా కొణిదెల నాగబాబు పేరును పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఖరారు చేయడం పట్ల భీమిలి జనసేన పార్టీ ఇంఛార్జి పంచకర్ల సందీప్ తో పాటు మాకు చాలా సంతోషంగా ఉందనీ 2 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు నీలాపు శంకర్ రెడ్డి అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగబాబు ఎన్నో సేవలందిస్తున్నారనీ అన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని నాగబాబు కి సమాచారం ఇచ్చారనీ అన్నారు. నామినేషన్ కు అవసరమైన పత్రాలు సిద్ధం చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారనీ అన్నారు.

జీవవైవిధ్యం గురించి ప్రతి విద్యార్థు లు తెలుసుకొని దానిని కాపాడవలసిన బాధ్యత కలిగి ఉన్నారని విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ జిల్లా విద్యా శిక్షణ సంస్థ అన్నారు.

భీమునిపట్నం, మార్చి 05, మేజర్ న్యూస్ :

జీవవైవిధ్యం గురించి ప్రతి విద్యార్థు లు తెలుసుకొని దానిని కాపాడవలసిన బాధ్యత కలిగి ఉన్నారని విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ జిల్లా విద్యా శిక్షణ సంస్థ అన్నారు. బుధవారం చిన్న వాల్తేరు లో గల రాణి చంద్రమతి బయోడైవర్సిటీ పార్కును ఛాత్రోపాధ్యాయులు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాల్ఫిన్ నేచర్ కన్సర్వేటరీ సొసైటీ ద్వారా నిర్ణయింపబడుతున్న ఈ బయోడేటా సిటీ పార్కులో రెండు వేల వరకు అరుదైన జాతుల మొక్కలు ఉన్నాయని ఔషధ మొక్కలు పగలు రాత్రి సమయాలలో ఆక్సిజన్ విడుదల చేసే మొక్కలు ఉన్నాయన్నారు. డాల్ఫిన్ నేచర్ కన్జర్వేటివ్ సొసైటీ డైరెక్టర్ రామమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అరుదైన బయోడైవర్సిటీ పార్కు ఇదేనే ప్రతి విద్యార్థి తమ జీవన విధానానికి వినియోగపడే మొక్కలు ప్రకృతికి వరప్రసాదాలుగా ఉన్న వన్యప్రాణుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని 24 సంవత్సరాలుగా ఈ బయోడైవర్సిటీ పార్కులో మొక్కలను సంరక్షిస్తున్నామని ఇది వృక్షశాస్త్ర విభాగస్తులకు పరిశోధనలకు కూడా వినియోగ పడుతుందని శాస్త్రాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమ జియో వైవిధ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ సంస్థలో వాలంటీర్లుగా చేరి జీవవైవిధ్య రక్షణలో పాలు పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు డైట్ నుండి ప్రథమ సంవత్సర ఛాత్రోపాధ్యాయులు 80 మంది తో పాటు చంద్రంపాలెం ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు మరియు అధ్యాపకులు ఎల్. సుధాకర్, జి.జి.ఎస్. నాగేశ్వరరావు, గొట్టేటి రవి, నీలిమ, సోమయాజులు, మహాలక్ష్మి, త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

డొంకాడ గ్రామానికి రోడ్డు పనులు మొదలు పెట్టాలని డిమాండ్

-గిరిజనులు డోలికట్టి వినూత్నంగా నిరసనలు

గొలుగొండ మండలం మార్చి 5 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో కె ఎల్లవరం పంచాయతీ శివారు డొంకాడ అనే గ్రామంలో పివీటిజీలు గిరిజనులు బుధవారం నాడు ఆందోళన చేపట్టారు డోలి కట్టి వినూత్నంగా నిరసన చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 29 మంది గిరిజన కుటుంబాలు జనాభా జీవనం సాగిస్తున్నారు కరక ఆర్ ఎం బి రోడ్డు నుండి డొంకాడ వరకు కిలోమీటర్ నర దూరం జీవో నెంబర్ 726 ఐ ఇన్స్పెక్షన్ నిధులు ఆర్ఆర్ ప్రాజెక్టు 30 / 10 /20 /23 తేదీన ఒక కోటి 35 లక్షలు రూపాయలు బీటి రోడ్డుకు నిధులు మంజూరు చేయమన్నారు అప్పటి ప్రభుత్వం కానీ ఫారెస్ట్ అనుమతులు లేవని రోడ్డు పనులను ప్రారంభించలేదు దీంతో ఎన్నికలు రావడంతో మా రోడ్డు పనులను జరగలేదన్నారు కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన 8 నెలల్లో అవుతుంది ని జనవరి 22 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంల వద్ద ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో డోలిలు కట్టుకొని అడ్డాకులు నెత్తి మీద పెట్టుకొని వినూత్నంగా ఆందోళన చేపట్టామన్నారు దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ డొంకాడ గ్రామానికి చెందిన ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేయమన్నారు స్వాతంత్రం వచ్చిన 7 8సంవత్సరాలు అవుతున్న మా కొండు గిరిజన గ్రామానికి రోడ్డు లేదన్నారు గత ఏడాది గ్రామానికి చెందిన తాంబలిజ్యోతి గెమ్మెల లక్ష్మి మీ ఇద్దరు గర్భిణీలు మార్గమధ్యలో డోలి లో తీసుకు వెళుతున్న సమయంలో డెలివరీ లు అయ్యారు నేడు డిజిటల్ ఇండియా గా అభివృద్ధి అవుతున్న ఈ సమయంలో తమకు కనీసం రోడ్డు లేకపోవడం విచారకరమన్నారు గ్రామస్తులు నిరసనలు తెలియపరుస్తున్నారు

విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం త్వరలో అఖిలపక్ష సమావేశం

విశాఖపట్నం, మార్చి 5, మేజర్ న్యూస్

విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ త్వరలో ఆరు జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఇతర నాయకులతో కలిసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక తేదీ ప్రకటిస్తామని ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఏడు జిల్లాల(శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ)లాయర్లతో ఒక సదస్సును ఏర్పాటు చేసి వారి ఇందుకు మద్దతు కూడగట్టామని పేర్కొన్నారు.భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై అఖిలపక్ష సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.ప్రజా ప్రతినిధులు, ఇతర నేతల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఈ ఆరు జిల్లాల ప్రజాభిష్టాన్ని వివరించనున్నట్లు తెలియజేశారు..హైకోర్టు బెంచ్ కోసం తాము చేస్తున్న కార్యక్రమాలకు అన్ని వర్గాలు తమ మద్దతు,సహకారం ఇవ్వాలని బెవర సత్యనారాయణ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ

గొలుగొండ మండలం మార్చి 5 మేజర్ న్యూస్

గొలుగొండ మండలం లో గలలిగొలుగొండ, కృష్ణదేవిపేట, పోలీస్ స్టేషన్ లనుఅనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై గొలుగొండ ఎస్సై రామారావు, కృష్ణదేవిపేట ఎస్సై తారకేశ్వరరావు లకు అవసరమైన సూచనలు అందించారు. స్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసి ఉంచిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకుని, వాటికి సంబంధించిన కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు. అలాగే, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే, గంజాయి అక్రమ రవాణా సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 1972 ద్వారా సమాచారం అందించాలనే విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పోలీసులు తరచూ పర్యటించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ లను నూతన భవనాలను జిల్లా ఎస్పీ సందర్శించి, భవనం నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమలలో జిల్లా ఎస్పీ తో పాటు నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ,గొలుగొండ, కృష్ణదేవిపేట ఎస్సైలు ఎం.రామారావు, వై.తారకేశ్వరరావు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలమైన అంగన్వాడి భవనం

- ఏ క్షణాన కూలుతుందోఅని భయపడుతున్న జనం.- మా పిల్లలను పంపించమంటున్న తల్లిదండ్రులు.- అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి.

జలుమూరు మార్చి 5 మేజర్ న్యూస్ :

జలుమూరు మండలంలోని టెక్కలి పాడు గ్రామంలోని అంగనవాడి భవనం సుమారు 30 ఏళ్లు క్రితము నిర్మించినదని, ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఏ క్షణాన ఎటువంటి ప్రమాదం జరుగుతుందో అని అంగన్వాడి విద్యార్థులు, బాలింతలు గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సుమారు 35 మంది వరకు బాలింతలు విద్యార్థిని విద్యార్థులు ఈ అంగన్వాడి భవనంలో ప్రతిరోజు ఉంటున్నారని అంగన్వాడీ టీచర్ బత్తుల లక్ష్మి తెలియజేశారు. ఏ క్షణంలోనైనా భవనము కూలిపోయే పరిస్థితి ఉంటుందని విద్యార్థుల బిక్కుబిక్కుమంటున్నారని ఆమెతోపాటు గ్రామస్తులు,నీటి సంఘం ప్రెసిడెంట్ పిరియా వెంకట్రావు, వాన మోహన్ రావు, టి అసిరి నాయుడు, లక్ష్మణరావు, అభయాంజనేయ యూత్ ప్రతినిధి ఎలమంచిలి సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి నూతన భవనమను నిర్మించే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు . ఈ విషయాన్ని అంగన్వాడి సూపర్వైజర్ పైల సునీత కు తెలియజేయగా ఈ విషయాన్ని ప్రాజెక్టు అధికారికి తెలియజేశామన్నారు. గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తికి వినతిపత్రం రూపంలో తెలియజేయగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు గ్రామస్తులు అంగన్వాడీ కార్యకర్త తెలియజేశారు . కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించడం కోసం కృషి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న భవనములో అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తే పిల్లలను పంపించమని తల్లిదండ్రులు అంటున్నారని అంగన్వాడి టీచర్ బత్తుల లక్ష్మి అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అంగనవాడి నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

కార్యాలయాల్లో పీడింగ్ గదులు

దుంబ్రిగుడ, మార్చి 5, మేజర్ న్యూస్:-

ప్రభుత్వ కార్యాలయాల్లో శిశువుకు పాలించే గదులను మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు. స్థానిక సీడీపీవో నీలిమ సిబ్బందితో మండల పరిషత్తు, తహసీల్దార్ కార్యాలయాల్లో పీడింగ్ గదులను ఏర్పాటు చేశారు ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు, కార్యాలయ పనుల నిమిత్తం వచ్చే బాలింతలకు ప్రత్యేకంగా పీడింగ్ గదులను ప్రభుత్వం ఆదేశాలతో కేటాయించారు. ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఐసీడీఎస్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

కె కోటపాడు సి డి పి ఓ వేదింపులు తాళలేక అత్మహత్య యత్నానికి పాల్పడిన పోతనవలస అంగన్వాడీ టీచర్.

-.సి డి పి ఓ పై క్రీమినల్ చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్. -కె కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పోందుతున్న అంగన్వాడీ టీచర్.

కే కోటపాడు మార్చి 5 (మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం పోతనవలస గ్రామం అంగన్వాడి టీచర్ బోజంకి నూకరత్నం ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడేలా చేసిన అంగన్వాడీ ప్రాజెక్ట్ అధికారిని మంగతాయారు, మరియు సూపర్వైజర్ రాములమ్మ లను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తాయి. బుధవారం సిఐటియు నాయకులు ఎర్ర దేవుడు, ఈర్లే నాయుడు బాబు, అంగన్వాడి యూనియన్ నాయకులు మాట్లాడుతూ, కే కోటపాడు మండలం లోని పోతన వలస అంగన్వాడీ టీచర్ ను గత మూడు రోజులుగా శనివారం ఉదయం అంగన్వాడి సెంటర్ కి వెళ్లి రికార్డులు వెరిఫికేషన్ చేసి అంగన్వాడి సెంటర్ లోనే ఐసిడిఎస్ సిడిపిఓ మంగతాయారు ఇష్టం వచ్చినట్లు తిట్టడం మొదలుపెట్టారు, అంతటితో ఆగకుండా అంగన్వాడి సెంటర్ రికార్డులను సిడిపిఓ తన వెంట తీసుకుని పోయారు. మరలా ఫోన్ చేసి టీచర్ ను సోమవారం కే కోటపాడు ప్రాజెక్టు ఆఫీసుకు రమ్మని, సుమారు గంటలసేపు ఆమెని వ్యక్తిగతంగా దుర్భాసతో చెప్పుకోవడానికి వీలుకాని భాషలతో నానా విధంగా వ్యక్తిగతంగా కూడా దూషించారని చెప్పారు. అందువలన మనస్థాపానికి గురై చీమల మందు త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంది, అంగన్వాడి టీచర్ నూక రత్నమునకు ఎటువంటి ప్రమాదం జరిగిన పీవో , సూపర్వైజర్ బాధ్యత వహించాలి, నీవు ఉద్యోగానికి పనిచేయవు, నీ జీతం ఆపేస్తాను,ఎవరితో చెప్పుకుంటావు చెప్పుకో అని హెచ్చరించారు, గతంలో కూడా ఇదే విధంగా కింతాడ పంచాయతీ జోగన్న పాలెం టీచర్ ని కూడా ఈ విధంగా వ్యక్తిగత దూషణ లతో దాడికి దిగి ఆత్మహత్య చేసుకోవడానికి ఆ టీచర్ పూనుకున్నది, అంగన్వాడీ టీచర్లపై వ్యక్తిగతంగా కూడా వేధించడం సరికాదన్నారు. ఉద్యోగ పరంగా ఏమైనా తప్పులు చేస్తే సంజాయిసి అడగాలి, లేక తగిన పనిష్మెంట్ ఇవ్వాలి . అంతేగాని వ్యక్తిగత దోషణలతో తిట్టే హక్కు ఎంత పెద్ద అధికారికైనా ఉండదు.చట్టంలో లేనిది, ఇటువంటి పరిణామాలు ఇకమీదట జరక్కుండా చూసుకోవాలని, సిఐటియుగా డిమాండ్ చేస్తుందన్నారు. వ్యక్తిగత దాడిని ఖండిస్తున్నాము, అంగన్వాడీ టీచర్ ను కే, కే కోటపాడు 50 పడకల ఆసుపత్రి లో పరామర్శించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు రొ%శీ%గలి ముత్యాల నాయుడు, ఈర్లే నాయుడు బాబు, ఎర్ర దేవుడు, ప్రాజెక్ట్ నాయకులు జి కుమారి, పి భవాని, ఎం లక్ష్మి, జ్యోతి, తదితరులు ఉన్నారు.

విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీలకు ఇంటర్మీడియట్ పరీక్షలు

ఆరిలోవ, మార్చి 5, మేజర్ న్యూస్

ఈనెల 3 నుంచి ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు విశాఖ కేంద్రకారాగారం నందు ప్రారంభమయ్యాయి. విద్య సంవత్సరానికి కేంద్ర కారాగారం నుంచి (10) మంది ఖైదీలు రెగ్యులర్ (05) మంది సప్లిమెంటరీ, ఇంటర్మీడియట్ కోర్స్ కు రిజిస్ట్రేషన్ అయ్యారు. వీరిలో (04) ఖైదీలు రాజమండ్రి కి , ట్రాన్స్ఫర్ అయ్యారు. మిగిలిన (11) మంది ఖైదీ లు సెంట్రల్ జైలు విశాఖపట్నం నందు పరీక్షకు హాజరవుతున్నారు. వీరికి పరీక్షలు నిర్వహించడానికి ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ , సి ఎస్ , డివో, లు విధులు నిర్వహిస్తున్నారని కేంద్ర కారాగారం పర్యవేక్షణ అధికారి యమ్. మహేశ్ బాబు తెలిపారు.

ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి 21వ ఆలయ వార్షికోత్సవం

కసింకోట మార్చి 5, మేజర్ న్యూస్:

మండలంలోని ఉగ్గినపాలెం గ్రామ శివారు జాతీయ రహదారి వద్ద గల ఉగిన పాలెం మాజీ సర్పంచ్ స్వర్గీయ కలగా రామ్ నాయుడు కలగా రామునాయుడు నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ 21వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జనసేన నేత కలగా గోవిందు ఆధ్వర్యంలో స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటాలు, భజనలు , డ్యాన్స్ బేబీ డ్యాన్స్ బేబీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనకాపల్లి జనసేన ఇన్చార్జ్ బీమర్శెట్టి రాంకీ, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కాయల మురళి, తదితర నాయకులు పాల్గొని శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం, సాయంత్రం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలగా అప్పారావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఆర్ఇసిఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కాలేజీలో గ్లోబల్ కెరియర్ కార్యక్రమం

కసింకోట మార్చి 5, మేజర్ న్యూస్ :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వారం రోజుల వేడుకల్లో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు బుధవారం కశింకోటలో గల రాజీవ్ గాంధీ ఆర్ ఇ సి ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో గ్లోబల్ ఛాలెంజ్ – కెరీర్ అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఉమా శంకర్ "పాలిటెక్నిక్ విద్యతో ఉజ్జ్వల భవిష్యత్తు మరియు స్త్రీ శక్తి" అనే అంశంపై మాట్లాడుతూ డిప్లొమా చేసిన విద్యార్థినులకు పరిశ్రమలలో మరియు ప్రభుత్వ రంగ సంస్థల్లో అద్భుత అవకాశాలు వున్నాయని, స్త్రీలు స్వతహాగా శక్తి, యుక్తి, సహణాలను కలిగి ఉంటారని, ఏ రంగంలో అయినా పురుషులకు ధీటుగా రాణించగలరు అన్నారు. ప్రపంచంలో ఎంతో మంది మహిళలు ఉదాహరణలుగా నిలుస్తారని చెప్పారు. వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలబడేలా కృషి చేయాలని సూచనలు చేసారు. సూపర్వైజర్ శ్రీమతి సుచరిత పౌష్టిక ఆహారం తీసుకోవాల్సిన అవసరం గూర్చి సలహాలు, సూచనలు చేసారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ ప్రిన్సిపల్ కె. శివ , విభాగాధిపతులు రమణ కుమార్, గణేష్, జగన్మోహినిలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కలక్టర్ ను కలిసిన గ్రామ సర్వేయర్ల సంఘం

- సమస్యలు పరిష్కరించాలని వినతి - సానుకూలంగా స్పందించిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం టౌన్, మార్చి 05, మేజర్ న్యూస్:

శ్రీకాకుళం జిల్లా సర్వే ఉద్యోగుల సమస్యల పరిస్కారం చెయ్యాలని గ్రామ సర్వేయర్ల సంఘం ప్రతినిధులు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను మంగళవారం రాత్రి కలసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో రీసర్వే చేస్తున్న సర్వే ఉద్యోగులు ఎదుర్కుంటున్న పలు సమస్యలకై కలక్టర్ ను కలిశామని, అందుకు సానుకూలంగా స్పందించారని హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని పైలట్ విలేజెస్ లో రీసర్వే వర్క్ కోసం ఇతర విలేజ్ సర్వేయర్స్ అందరూ పైలట్ విలేజెస్ కి, ఇతర గ్రామాలకు, మండలాలకు డిప్యూటేషన్ వెళ్తున్నందున విలేజ్ సర్వేయర్స్ కి బయోమెట్రిక్ వెసులుబాటు కల్పించాలని, పైలట్ విలేజ్ రీసర్వేలో ఎస్వోపి ప్రకారం సమూహంలో ఉన్న విఆర్వో, ఇతర సభ్యులు అటెండ్ అవ్వకపోవడం వలన, జిటి చేయుటకు ఆలస్యం అవుతుందని, నిర్దేశించిన టార్గెట్లు చేరుకోవడానికి విఫలము అవుతున్నామన్నారు. రీసర్వే నందు సర్వే శాఖ పాత్ర ఎంతవరకు అన్నది అధికారులకు అర్థమయ్యే విధంగా వివరించి, సర్వేయర్లను సర్వే శాఖ పనులకి, రిసర్వే కాక అనేక సంక్షేమ సర్వేలకు ఉపయోగించుకుంటున్నారని, ఎమ్మార్వో, డిఐఓఎస్ , ఎంపిడివోలకు, మండల సర్వేయర్లకి తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు. గ్రామ సర్వేయర్లకు పనిదినములలో పని చేసి, సెలవు దినములలో సెలవు పొందు విధముగా వెసులుబాటు అందించాలని, రీ సర్వే డిప్యూటేషన్లో ఉన్న గ్రామ సర్వేయర్ల స్థానంలో, మండలంలో ఉన్న గ్రామ సర్వేయర్లను తాత్కాలికంగా భర్తీ చేయాలన్నారు. గ్రామ సర్వేయర్లు రీ సర్వే ప్రాజెక్టులో తీవ్రమైన ఒత్తిడికి గురై అనారోగ్యం బారినపడుతున్నామని కావునా ఉన్నతాధికారులు మా సమస్యలు పరిస్కారమయ్యే విధంగా చొరవతీసుకోవాలన్నారు.

అపోలో డాక్టర్ అబ్దుల్ ఖాన్ కు అరుదైన గౌరవం

ఆరిలోవ, మార్చి 5, మేజర్ న్యూస్

లియాన్, ఫ్రాన్స్ లో జరగనున్న ఏఫోర్ట్ వార్షిక సమావేశంలో మౌఖిత ప్రదర్శన కోసం 3 శాస్త్రీయ కథనాలు ఆమోదించబడ్డాయి.ఈ ఏడాది జూన్ లో ఫ్రాన్స్ లోని లియోన్ లో జరగనున్న ప్రతిష్టాత్మక ఏఫోర్ట్ (యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ఆర్థోపెడిక్ అసోసియేషన్స్ ఇన్ ఆర్థోపెడిక్స్, ట్రామాటాలజీ) వార్షిక సదస్సులో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ప్రొఫెసర్, హెచ్ ఓ డి డాక్టర్. అబ్దుల్ ఖాన్ సమర్పించిన 3 సైంటిఫిక్ రీసెర్చ్ ఆర్టికల్స్ ఆమోదించబడ్డాయి, యూరోపియ వార్షిక సదస్సులో 3 పేపర్లను మౌఖిక ప్రదర్శన కోసం ఆమో దించడం ఇక్కడ పనిచేస్తున్న వ్యక్తికి దక్కిన అరుదైన గౌరవం ఈమేరకు ఏఫోర్ట్ కాన్ఫరెన్సైం టిఫిక్క మిటీ ఒక లేఖను పంపింది.శాస్త్రీయ కథనాలలో మోకాలి, తుంటి ఆస్టియో ఆర్థరైటిస్ (ముసలితనపు కీళ్ళ, తుంటి వ్యాధి) యొక్క ప్రారంభ దశలకు (ప్లేట్ రిచ్ ప్లాస్మా) (హైలురోనిక్ యాసిడ్) ఇంజెక్షన్ల యొక్క 2 సంవత్సరాల ఫాలో అప్ ఫంక్షనల్ ఫలితాలు ఉన్నాయి. మోకాలి, తుంటి ఆస్టియో ఆర్థరైటిస్ యొక్క ప్రారంభ దశలలో పి ఆర్ మరియు హెచ్. ఏ ఇంజెక్షన్లు రెండూ ప్రభావవంతంగా ఉన్నాయని పేర్కొన్నారు.

చిత్రలేఖనం పై విద్యార్టినీలకు పోటీ

-జిల్లాలో కొనసాగుతున్న మహిళ సాధికారత వారోత్సవాలు.

శ్రీకాకుళం, మార్చి 05, మేజర్ న్యూస్.

జిల్లాలో వివధ పాఠశాల విద్యార్టినీలకు చిత్రలేఖనం(పెయింటింగ్) పోటీలు జిల్లా పోలీసు అధికారులు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, రానున్న మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో జరుగుతున్న మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది పాఠశాలల సందర్శించి విద్యార్థులతో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థినులకు మహిళ చట్టలు,లింగ సమానత్వం గురించి మరింత అవగాహన కల్పించారు.విద్యార్థినులు తమ సృజనాత్మకతను ఉపయోగించి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే చిత్రాలను గీశారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులను ప్రోత్సహిస్తాయి మరియు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి అని పేర్కొన్నారు.మహిళల భద్రతకు పోలీసుల సహాయం కొరకు, డయల్ 100 లేదా 112 కు ఫోన్ చేయడం.సైబర్ నేరాలపై పోలీసులను సంప్రదించాలన్నారు.

ఉపాధి వేతనదారులకు 200 రోజులు పని కల్పించాలి

నెల్లిమర్ల, మార్చి 5, మేజర్ న్యూస్:

ఉపాధి వేతనదారులకు 200రోజులు పని కల్పించాలని రైతు సంఘం నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కొత్తపేట లోజగ్గయ్య చెరువులో నిర్వహిస్తున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు వలసలు నివారణకు కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందన్నారు. అయితే కేంద్రం బడ్జెట్ లో ఉపాధి పథకానికి నిధులు తగ్గించి కూలీలకు ద్రోహం చేస్తుందన్నారు. అలాగే ఉపాధి నిధులను దారి మళ్లించి పనిలేకుండా చేస్తుందని చెప్పారు. కూలీలకు వేతనాలు రెండు వారాల్లోగా చెల్లించాలని చట్టంలో ఉన్నప్పటికీ గత 8 వారాలుగా వేతనాలు చెల్లించకుంటే వారు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. పని ప్రదేశంలో టెంట్లు, మందులు కిట్లు లేకుండా కూలీలు ఎండదెబ్బకు గురైతే ఎవరు భాద్యులని ఆందోళన వ్యక్తం చేశారు.

మహిళా సాధికారతే అసలైన అభివృద్ధి

- డీఎస్పీ సి.హెచ్. వివేకానంద- ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

శ్రీకాకుళం, మార్చి 05, మేజర్ న్యూస్:

మహిళా సాధికారతే అసలైన అభివృద్ధి అని శ్రీకాకుళం డిఎస్పి .సి.హెచ్ వివేకానంద అన్నారు. జె.ఆర్.పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం .అవతారం ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో నాలుగు మండలాల ఉమెన్ కానిస్టేబుల్, మహిళా పోలీసులు (పోలీస్ మహిళా సిబ్బందికి) ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రణస్థలం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పి వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. అవకాశాలని అందిపుచ్చుకొని తమ కుటుంబంతో పాటు సమాజంలోనూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాలని సూచించారు. అన్ని రంగాలతో పాటు పోలీస్ శాఖలో కూడా మహిళలు అధికంగా సేవలందించడం సంతోషదాయకం అని ప్రశంసించారు .జె.ఆర్.పురం సి.ఐ అవతారం మాట్లాడుతూమహిళల హక్కులు, చట్టాలు వివరించారు. స్వీయ రక్షణ పెంపొందించుకోవటానికి తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు, ప్రత్యేక దినోత్సవాలు జరపడం వల్ల ఒత్తిడి తగ్గి మానసికోల్లాసం పెంపొందుతుంది అన్నారు. క్షేత్రస్థాయిలో మహిళా పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను సూచించారు . ప్రత్యేక ప్రతిభ కనబరిచిన జి.ఎం.ఎస్.కె.లకు మూడు నెలలకు ఒకసారి ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జె ఆర్ పురం,లావేరు, జి.సిగడాం , ఎచ్చెర్ల స్టేషను ఎస్సైలు ఎస్.చిరంజీవి, సందిఫ్ కుమార్, మధుసూదనరావు, ఎంపీడీవోలు ఈశ్వరరావు, పి.వెంకట్ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అందరికీ విందు ఏర్పాటు చేసి జ్ఞాపికలు అందజేశారు.

ఐఐఐటీలో మెగా క్లీనింగ్ కార్యక్రమం

-క్లీన్ క్యాంపస్ - గ్రీన్ క్యాంపస్ -డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ

శ్రీకాకుళం, మార్చి 05, మేజర్ న్యూస్:

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మెగా స్వచ్ఛ క్యాంపస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ,ఏవో ముని రామకృష్ణ పర్యవేక్షణలో క్యాంపస్ లో ఉన్న నాగావళి, వంశధార, చంపావతి, వేగావతి, సువర్ణముఖి, మహేంద్రతనయ, అక్షయ మొదలైన తరగతి గదుల భవన సముదాయం చుట్టూ వాలంటీర్లు ప్లాస్టిక్ మరియు పేపర్ ను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం వసతి గృహాల చుట్టూ ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. డైరెక్టర్ మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత పర్యావరణ – పరిరక్షణ మొదలైన వాటిపై పిల్లల్లో అవగాహన కలిగి సామాజిక బాధ్యతతో భవిష్యత్తు తరాలను స్వచ్ఛత వైపు నడిపించటమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఏవో ముని రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సూచనల మేరకు స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా ఆరోగ్యం – పరిశుభ్రత పాటించాలని చెబుతూ ఇందులో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు డీన్ మోహన్ కృష్ణ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు అంకిత భావంతో సేవా కార్యక్రమాల్లో ముందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కో – ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వి. సింహాచలం, డా.జి. ఈశ్వరరావు, డి. సింధూజ, ఆర్.పద్మావతి, టి. అసిరినాయుడు డా.బి.శ్రీధర్, పీఆర్వో. మామిడి షణ్ముఖ, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సౌకర్యాలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలనూ ఉపేక్షించము

విజయనగరం కార్పోరేషన్, మార్చి 5, మేజర్ న్యూస్:

నగరంలోని 35వ డివిజన్లో జరిగిన క్షేత్రస్థాయి పర్యటనలో విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పర్యటించారు. వీటి అగ్రహారం నుండి ప్రారంభమైన పర్యటన డివిజన్ వ్యప్తంగా సాగింది. ముఖ్యంగా పార్కులు, ఇతర ఖాళీ స్థలాలు అప్రశుభ్రంగా ఉండడానికి గమనించి తక్షణమే పరిశుభ్రపరచాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే చెత్తాచెదరాలు పేరుకుపోయిన కాలువలను చూసి సిబ్బందిని మందలించారు. ఆయనే స్వయంగా పారిశుధ్య పనివార్లను తెప్పించి అక్కడికక్కడే కాలువలను పరిశుభ్రపరిచే ప్రక్రియను చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సౌకర్యాలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పారిశుద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ నగర క్రమబద్ధీకరణకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. రహదారులను ఆక్రమించి ఎటువంటి నిర్మాణాలను చేపట్టరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి

నెల్లిమర్ల, మార్చి 5, మేజర్ న్యూస్:

సమగ్రశిక్ష ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ, గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. బుధవారం నెల్లిమర్ల ఎమ్మార్సీ కార్యాలయం వద్ద సమగ్రశిక్ష ఉద్యోగులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో అకౌంటెంట్ రామకృష్ణ, ఆపరేటర్ భారతి, ఐఈఆర్టీలు బెల్లాన అప్పలనాయుడు, పురుషోత్తమ నాయుడు, సీఆర్పీలు బివి రమణ, ఎం అచ్చంనాయుడు, బి ఈశ్వరరావు, జి లక్ష్మణరావు, ఎం రేవతి, మెసేంజర్ గోవిందమ్మ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు కు పెయింటింగ్ పోటీలు:

బొబ్బిలి, మార్చి 5: మేజర్ న్యూస్:

ఈ నెల 8 దిన మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు కు పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయనగరం జిల్లా గౌరవ ఎస్ పి శ్రీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా బుధవారం పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బొబ్బిలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ గారు అయిన శ్రీమతి. భవ్య రెడ్డి , బొబ్బిలి టౌన్ సిఐ పి..మే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అభ్యుదయ స్కూల్ బొబ్బిలి నందు విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.

స్మశాన వాటిక నిర్మాణం పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి, మార్చి 5బీ మేజర్ న్యూస్:

పట్టణం లోని నిర్మాణం జరుగుతున్న స్మశాన వాటిక పనులను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు.ఈ మేరకు బుధవారం కమిషనర్ శ్రీమతి యల్. రామలక్ష్మి గ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్ వార్డురేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ మరియు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్స్ సెక్రటరీలతో మల్లమ్మ పేట సచివాలయ పరిధిలో విస్తృతస్థాయి పర్యటన నిర్వహించారు. అనంతరం పట్టణ పరిధిలో గల ఐటిఐ కాలనీ, బాలాజీ నగర్, రాజా నగర్ కాలనీ మరియు మల్లంపేట స్మశాన వాటికలలో సుమారు 68.00 లక్షల అంచనా వ్యయంతో జరుగుతున్న ప్రహరీ గోడలు మరియు షెడ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు యొక్క ప్రగతి నివేదికను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి నుండి అడిగి తెలుసుకున్నారు.తదుపరి మల్లమ్మ పేటలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి కాలువలలో సిల్ట్ పేరుకుపోయి ఉండటంతో ఆగ్రహించి ప్రతిరోజు సిల్ట్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు. శివాలయం వీధిలో అవుట్ఫాల్ డ్రైన్కు ఎక్స్టెన్షన్ త్రవ్వించాలని ఆదేశించారు. బొబ్బిలి నుండి మల్లమ్మ పేటకు వెళ్లే పైప్ లైన్ కు సంబంధించి ఇంజనీరింగ్ విభాగము మరియు టౌన్ ప్లానింగ్ విభాగం వారితో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు కంట్రోల్ రూం

నెల్లిమర్ల, మార్చి 5, మేజర్ న్యూస్:

తాగునీటి ఎద్దడి నివారణకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ రామకృష్ణ రాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాలలో ఎక్కడైనా చేతిపంపులు మరమ్మత్తులకు గురైతే కంట్రోల్ రూం అధికారి పి సుదర్శనం ఫోన్ నెంబరు 9701185131 సమాచారమందిస్తే క్రాస్ ప్రోగ్రామ్ చేస్తామని చెప్పారు.

దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ సేవలు అమోఘం

బాదంగి, మార్చి 5, మేజర్ న్యూస్:

దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ మరియు మండలి సీఈవో ఎల్ శాంతి సొసైటీని 1999 సంవత్సరంలో ప్రారంభించారు అంచలంచులుగా దానిని ఆమె అభివృద్ధి చేశారు నేడు బాదంగి ఎత్తు బ్రిడ్జి సమీపంలో నూతన భవనంలో సేవలను అందిస్తున్నారు ఆమె ఆధ్వర్యంలో ఈ సొసైటీలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది నిరంతరం వ్యవసాయ కార్యక్రమాల్లో భాగంగా సేంద్రియ పద్ధతుల్లో రైతులు తక్కువ పెట్టుబడితో వ్యవసాయం చేస్తే సాంకేతిక సలహాలను సూచనలను ఇవ్వడం జరుగుతుంది. నాబార్డ్ సహకారంతో గ్రామీణ మహిళలకు వారి జీవనోపాధి మెరుగుపడేందుకు వ్యాల్యూ ఎడిషన్ పై శిక్షణ ఇచ్చి వారి వద్ద నుండి మరల వారు తయారు చేసినటువంటి వస్తువులను తీసుకుని మరల మార్కెటింగ్ చేయడం జరుగుతుంది. వివిధ శాఖల ద్వారా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారు ఈ సంస్థ ద్వారా నాబార్డ్ సహకారంతో బాదంగి సాలూరు కొమరాడ మండలాల్లో ఎఫ్ పి ఓ లను ఆమె నడిపిస్తున్నారు వ్యవసాయ శాఖ ఆర్టికల్చర్ ఆర్ఎస్ ఏఆర్ఎస్ ఐసిఎంఆర్ మొదలగు శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు నూతన సాంకేతిక సలహాలు ఇచ్చి విత్తనాలను పంపిణీ చేయడం గుంజి సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో వారి యొక్క పరిసరాలలో పరిశుభ్రత పాటించినప్పుడు గుంజి సహకారంతో కొన్ని కిట్లను పంపిణీ చేయడం జరుగుతుంది సాలూరు మండలంలో తోనం పంచాయతీలో గల 16 గ్రామాలను తీసుకుని ఎస్టీ రైతులకు జీడి మామిడి తోటలో పలు పంటలను వేయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. వీరితో ఆయా పంటలలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే విధంగా వారి జీవనోపాదులను మెరుగుపరిచే విధంగా వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆయా గ్రామాల్లో కొంతమందిని యువకులను తీసుకొని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం వ్యవసాయ విధానంలో సాంకేతిక సలహాల

ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే



చీపురుపల్లి మార్చి 4 మేజర్ న్యూస్:

సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాలుదేనని జడ్ పి పరిషద్ విశ్రాంత విద్యాధికారి కె. ఆనందసాగర్ అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1965 – 1969 వరకు ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తిచేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం పాఠశాల ఆవరణలో పాఠశాల హెచ్ ఎమ్. కె చంద్ర శేఖర కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అరవై ఏళ్ళ కిందట స్కూల్ విడిచిన పూర్వ విద్యార్థులు సమావేశమై సన్మానించడం విశేషమని, అందులో పలువురు ఉపాధ్యాయులు వారి ఉపాధ్యాయున్ని గౌరవించిన తీరు సమాజానికి మార్గదర్శం అవుతుందన్నారు. పురాతన ఉన్నత పాఠశాల ఎందరికో అత్యున్నత స్థానాలు పొందడానికి దోహదపడిందని అందుకు వారు ఈ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని హెచ్. ఎమ్ చంద్రశేఖర్ కోరారు. ఈ సభలో ఎ. యు. ప్రొఫెసర్ ఎమ్ సూరప్పడు, గ్రామీణ బ్యాంకు విశ్రాంత అధికారి యు. రాంబాబు, పి. మోహనరావు, డీలర్ల సంఘ నాయకుడు సూరు చిట్టి కృష్ణ, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం, రాయపురెడ్డి కృష్ణారావు, సమ్మేళనం కన్వీనర్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎమ్. వి. ఎస్. ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు. అంతకముందు పాఠశాలలో గల సరస్వతీ విగ్రహానికి అందరూ పూలమాలలు వేశారు.

నాడు సంక్షేమ పాలన నేడు అరాచక పాలన మాజీ ఎమ్మెల్యే చంబ %శీ%గి వెంకట చిన్నఅప్పలనాయుడు

రామభద్రపురం మేజర్ న్యూస్

నాడు వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తే నేడు కూటమీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరాచక పాలన సాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చంబ%శీ%గవెంకట చిన్నఅప్పలనాయుడు అన్నారు స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు చొక్కోపు లక్ష్మణరావు తో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒకటి కూడా అమలు చేసే పాపానలేదని మండిపడ్డారు భవిష్యత్తులో బాబుకు సూర్యుటీ అని చెబుతూ టిడిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ బాండ్లు కూడా పంచారని బాబు చేసిన మోసాలునిదర్శనమని ఆయన విమర్శించారు నాడు మామ ఎన్టీఆర్ కి ఎన్ని పోటు పొడిచి పదవి లోక్కున్నారని నేడు ప్రజలను మోసం తో వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చినగణుడు చంద్రబాబు అని అన్నారు ఎన్నికల ముందు అన్ని వర్గాలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల అయినా హామీల అమలు చేయలేక చేతులు ఎత్తయడం ఆయన మోసానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులతో వైయస్సార్ నాయకులు పై అక్రమ కేసులు బనాయిస్తూ అరాచక పాలన చేస్తున్నారని అన్నారు గ్రామాల్లో విచ్చలవిడిగాబెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారని విమర్శించారు గ్రామాల్లో మద్యం ఏరిలైపారుతున్న అధికారులు చూసి చూడనట్లుగా ఉంటున్నారని ఆయన ఆరోపించారు అధికారి పార్టీ నాయకులు ఒత్తిడికి సంబంధిత అధికారులు చూసి చూడనట్లు పదిలేయడమే అరాచక పాలనకు నిదర్శనం అన్నారు ఈ అరాచక పాలన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు బుద్ధి చెప్పినట్లు ప్రజలు కూడా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదం

లారీ ప్రమాదంలో వృద్ధురాలు మృతి

చీపురుపల్లి మార్చి 5 మేజర్ న్యూస్ :

మండలంలోని బైరెడ్డిపేట గ్రామంలో జరిగిన లారీ ప్రమాదంలో గాయపడిన బైరెడ్డి సూరమ్మ (64) వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు గ్రామంలో జొన్నలు లోడింగ్ చేసుకొనేందుకు వెళ్లిన లారీ రివర్స్ గేరులో వెనక్కు తిప్పుచుండగా ప్రమాదవశాత్తు ఇంటి గోడను ఢీ కొట్టింది. గోడకు అవతల వైపు నివాసముంటున్న బైరెడ్డి సూరమ్మ పై గోడ పడిపోవడంతో వృద్ధురాలు తీవ్ర గాయాలు పాలయింది. ప్రథమ చికిత్సల కొరకు చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అత్యవసర చికిత్స నిమిత్తం విజయనగరం పంపించారు. అక్కడ చికిత్స పొందుతు వృద్ధురాలు మృతి చెందినట్లు హెచ్ సి రమణ తెలిపారు. ప్రమాదానికి కారణమైన వారితోపాటు డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని ఆయన తెలిపారు.

టెన్త్ లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి: డి ఈ ఓ

చీపురుపల్లి మార్చి 5 మేజర్ న్యూస్:

పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి యు మాణిక్యం నాయుడు విద్యార్థులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్లో విద్యార్థుల సామర్థ్యం పట్ల ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు శత శాతం ఫలితాలను సాధించే విధంగా కృషి జరపాలని సూచించారు. అలాగే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ తీరుని పరిశీలించారు.

అమ్మవారి జాతర ఆదాయం రూ.24.66 లక్షలు

చీపురుపల్లి మార్చి 4 మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ కనక మహాలక్ష్మి వార్షిక జాతర సందర్భంగా అమ్మవారి హుండీ ఆదాయం రూ.24,66,278 వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఈవో బి శ్రీనివాసరావు తెలిపారు. అమ్మవారి హుండీలు బుధవారం తెరిచి లెక్కించినట్టు విలేకరులకు తెలిపారు. అమ్మవారి దర్శనం టికెట్ల ద్వారా, విరాళాల రూపంలో రూ.10,18,976 రాగా, గత నెల 24 నుండి మార్చి నెల 5 వరకు హుండీల ద్వారా అమ్మవారి ఆలయానికి రూ.14,47,302 ఆదాయం లభించినట్లు వివరించారు. తనిఖీదారు జి శ్యాం ప్రసాద్ పర్యవేక్షణలో అమ్మవారి ఆదాయం లెక్కించినట్టు చెప్పారు. అదేవిధంగా ఒక గ్రాము బంగారం, 80 గ్రాముల వెండి, హుండీ ఆదాయం ద్వారా లభించిందన్నారు. గత ఏడాది వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఈ ఏడాది అదనపు ఆదాయం అమ్మవారికి లభించినట్టైందని అభిప్రాయపడ్డారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పోలీసుల సమక్షంలో ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో హుండీలను తెరిచి లెక్కించడం జరిగిందని ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు

తూర్పు కాపుల సంక్షేమానికి గ్రామ కమిటీలు దోహదం

రావికమతం మార్చి 5 మేజర్ న్యూస్ :

తూర్పు కాపులు సంక్షేమానికి గ్రామ కమిటీలు తూర్పు కాపు జిల్లా అధ్యక్షులు కరణం శ్రీహరి తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల తూర్పు కాపు సంఘ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో తూర్పు కాపు కమిటీలును నియమించలన్నారు వీరి ద్వారా కుల సంఖ్య సునాయసంగా గుర్తించవచ్చున్నారు . వివిధ ఎన్నికలలో ఈ సంఖ్యా బలం కీలకం కానున్నదని ఆయన చెప్పారు. మండల తూర్పు కాపు సంఘ అధ్యక్షులు గెంజి మోదినాయుడు మాట్లాడుతూ గతంలోనే మండలంలో అన్ని గ్రామాలను కలుపుతూ తూర్పు కాపు సంఘ పాలకవర్గం నియమించడం జరిగిందన్నారు. ఈ పాలకవర్గ సభ్యులు వారి పరిధిలోని గ్రామ కమిటీలను నియమించుటకు చొరవ తీసుకోవాలన్నారు.

కూటమి నిధులు.. వైసిపి పెత్తనం.అధికారుల అండదండ

-అధికారుల తీరుపై అభిష్టానానికి ఫిర్యాదు చేయనున్న టిడిపి కార్యకర్తలు..

కొయ్యూరు మార్చ్ 5మేజర్ న్యూస్ :

టి డి పి నియోజకవర్గస్థాయి నాయకులు మండల స్థాయి నాయకులను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఇది అలుసుగా తీసుకుని టిడిపి కార్యకర్తలను మండల స్థాయి అధికారుల సైతం పక్కన పెడుతున్నారని పలువురు టిడిపి కార్యకర్తలు పత్రికా ప్రకటన ద్వారా ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 42 సంవత్సరాలు నుండి ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా వెనుకంజ వేయకుండా పార్టీని ముందుకు నడిపిస్తున్న కార్యకర్తలను దూరం చేసుకోవడం రాబోయే రోజుల్లో పార్టీకి తీరని నష్టం కలుగుతుందని ప్రకటన ద్వారా హెచ్చరించారు. గడచిన ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం పలు కేసులను పెట్టినప్పటికీ భయపడకుండా పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేశారు. ఫలితంగా గత సార్వత్రిక ఎన్నికలలో టిడిపి విజయానికి దోహద పడిందని, అలాంటి బలమైన కార్యకర్తలను నియోజకవర్గ స్థాయి నాయకులు పక్కన పెట్టారన్నారు. అలాగే టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి నాయకులను కార్యకర్తలను ఆహ్వానించకుండా వైసీపీ ప్రభుత్వ పరిపాలన ప్రస్తుతం సాగుతుందనే భ్రమలో అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు పనితీరు మార్చుకుని కూటమి నాయకులను కలుపుకుని ముందుకు వెళ్లాలని, లేని పక్షం లో 33 పంచాయతీల కూటమి నాయకులు కలిసి ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి, అలాగే విద్యాశాఖ మంత్రి కి అధికారుల పనితీరు పై ఫిర్యాదు చేయనున్నట్లు పత్రిక ప్రకటన ద్వారా హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, మాజీ మార్కెట్ చైర్మన్ దుచ్చరి చిట్టి బాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కోర్రు రామూర్తి, సీనియర్ నాయకులు అనిశెట్టి చిరంజీవి,యలమంచిలి వరహాల బాబు, ఎస్.కె ఖాన్ , కొట్టేడి భాస్కరరావు, రొంగల గోవింద్, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉల్లి వెంకటేశ్వర్లు, కురుజు శ్రీను, కూనిశెట్టి జోగారావు, బేతాల అప్పన్న, పల్లాల అబ్బాయి రెడ్డి , టిఎన్ఎఫ్ఎస్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వోల్వో కార్ ఇండియా కొత్త ఎక్స్ సి 90 విపణిలోకి...

అధునాతన ఫీచర్లు, రూపకల్పన మెరుగుదలలతో ప్రీమియమ్ ఎస్ యు వి

విశాఖపట్నం, మార్చి 5, మేజర్ న్యూస్

వోల్వో కార్ ఇండియా తన నూతన ఎక్స్ సి 90 ఎస్ యు వి ని ఆవిష్కరించింది, లగ్జరీ ఎస్ యు వి లలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. రూ. 1,02,89,900 (ఎక్స్-షోరూం) ధరకే అందుబాటులో ఉన్న ఎక్స్ సి 90, ఆధునిక సాంకేతికత ప్రామాణిక రూపకల్పనను కలిగి ఉంది. వాహన ప్రారంభ కార్యక్రమం న్యూఢిల్లీ లోని స్వీడన్ ఎంబసీ వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి స్వీడన్ రాయబారి జాన్ థెస్లెఫ్ వోల్వో కార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి మల్హోత్రలు ఆవిష్కారించారు. వోల్వో కార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి మల్హోత్రా మాట్లాడుతూ,"ఈ ప్రతిష్టాత్మక ఎస్ యు వి చాలా కాలంగా మా విజయానికి మూలస్తంభంగా ఉంది. ఇప్పుడు భారత మార్కెట్‌లో కొత్త ఎక్స్ సి 90 ని అందుబాటులోకి తీసుకురావడం చాలా ఆనందంగా ఉంది. స్వీడిష్ లగ్జరీ రూపకల్పన యొక్క గరిష్ఠ ప్రమాణాలను ఈ ఎస్ యు వి ప్రతిబింబిస్తుందన్నారు. భద్రతను సమన్వయం చేసే వోల్వో బ్రాండ్ సారాంశాన్ని ఇది సజీవంగా చూపిస్తుంది. విరివిగా ఉన్న వీల్‌బేస్, సౌలభ్యం, మరియు సమర్థతతో ఈ వాహనం ప్రయాణ అనుభవానికి కొత్త డైమెన్షన్‌ను జోడిస్తుంది, ఆధునాతన ఎక్స్‌టీరియర్ డిజైన్ దీని విశిష్టమైన రోడ్ ప్రెజెన్స్‌ను మరింత బలపరుస్తుంది," అన్నారు. ఈ సందర్భంగా స్వీడన్ రాయబారి జాన్ థెస్లెఫ్ మాట్లాడుతూ, "భారతదేశం, స్వీడన్ల మధ్య ఉన్న బలమైన స్నేహం ఆర్థిక, సాంకేతిక సంబంధాలను బలోపేతం చేస్తోంది. స్వీడిష్ నూతన ఆవిష్కరణలకి ప్రతీకగా వోల్వో ఎక్స్ సి 90 నిలుస్తుందన్నారు . వాహన నైపుణ్యం భారతీయ వినియోగదారుల నమ్మకాన్ని స్వీడిష్ కాపాడుతుందన్నారు. ఈ ఎస్ యు వి యొక్క లగ్జరీ, భద్రత, మరియు పనితీరు భారతీయ మార్కెట్లో మంచి ఆదరణ పొందుతుందనే విశ్వాసం మాకు ఉంది," జాన్ థెస్లెఫ్ తాము విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.

ప్రమాదవశాత్తు ధాన్యం మిల్లు తొట్టెలో పడి వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, మార్చి 4, మేజర్ న్యూస్:

మండలం చిన్నబమ్మిడి పంచాయతీ పరిధిలోగల శ్రీ వెంకటసత్య మోడ్రన్ రైస్‌మిల్లులో సోమవారం రాత్రి జరిగిన ప్రమాధంలో చిన్నబమ్మిడి గ్రామానికి చెందిన గొండు రాజారావు (34) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే రైస్‌మిల్లులో ధాన్యం అడుతున్న సమయంలో ఓ బస్తా దాన్యం తొట్టిలో వేసి మరో బస్తా తెచ్చేందుకు వెలుతూ కాలుజారీ ధాన్యం నిల్వచేసే అండర్ గ్రౌడులో పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అయితే సమీపంలో తోటి కళాసీలు హుటాహుటీనా మిల్లు యజమానికి సమాచారం ఇచ్చి 108కు సమాచారం ఇచ్చారు. 108 సంఘటన స్థలానికి చేరుకొని సంబందిత సిబ్బంది రాజారావును పరిశీలించగా అప్పటికే రాజారావు మృతి చెందినట్లు 108 సిబ్బంది నిర్ధారించారు. రాజారావు భార్య జగదీశ్వరి ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ మంగళవారం కేసు నమోదు చేసి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతునుకి కుమార్తె గీతామాధురి (9), కుమారుడు తేజ (6) ఉన్నారు. పిల్లలు చిన్నవారు కావడం, తల్లి దండ్రులు సుభద్ర, ఆదినారాయణలు వృద్దులు కావడంతో ఆ కుటుంబానికి పెద్దదిక్కు అయిన రాజారావు మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడిరదని కుటుంబసభ్యులు, బంధువులు రోదిస్తున్నారు. అందరితో కలివిడిగా ఉండే రాజారావు ఇలా మృతి చెందడంతో చిన్నబమ్మిడి గ్రామం సోకసంద్రంలో నిండింది.

891 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

- పశువైద్యాధికారి కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, మార్చి 4, మేజర్ న్యూస్:

మండలంలో పశువులకు ముమ్మరంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరుగుతుందని కోటబొమ్మాళి పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మండలం మెండపేట, పొన్నానపేట, పాకివలస, కొబ్బరిచెట్లుపేట, నారాయణవలస, నిమ్మాడ, సుబ్బారావుపేట తదితర గ్రామాలలో 891 పశువులకు వేయటం జరిగిందన్నారు. రాష్ట్ర మొత్తంగా మార్చి 1వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు టీకాల కార్యక్రమం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతుందన్నారు. టీకాలు కార్యక్రమం చల్లని వేళలో మాత్రమే చేయాలి. ఉదయం 6.00నుండి 9.30గంటల వరకు పశువైద్యాధికారి పర్యవేక్షణలో వేసుకోవాలి, 3 నెలలు దాటిన పశువులు అన్నింటికి టీకాలు వేయాలి, చూడు పశువులకు కూడా చేయవచ్చు. నిండు చూడు పశువులకు వేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు అనంతరావు, కుటికుప్పల ముఖుందరావు, జ్యోతికుమారి, వెంకటరత్నం, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 8వ తేదీన జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

- జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, మార్చి 4, మేజర్ న్యూస్:

స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో ఈనెల 8వ తేదీన జరగనున్న జాతీయ లోక్‌ఆదాలత్‌లో రాజీ మార్గం ద్వారా ఎక్కువ కేసులు పరిష్కరించి విజయవంతం చేయాలని మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు అవరణలో న్యాయవాధులు, పోలీసులతో ముందస్తు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముందుగా కక్షిదారులను గుర్తించి వారికి రాజీ మార్గంద్వారా కేసులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అమె సూచించారు. ఎక్కువ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించే న్యాయవాధులకు, కక్షిదారులకు జాతీయ లోక్‌ఆదాలత్ రోజున బహుమతులు అందజేయటం జరుగుతుందని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధులు లఖినేని శ్రీనివాసరావు, వై. వెంకటరావు, బి. నారాయణరావు, బి. మధు, జి. జీవన్, పి. బాబురావు, బి. ధర్మారావు, కె. వెంకటరావు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, నౌపడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవస్థాపకుల కోసం

ది వై క్లబ్ రూపకల్పన

విశాఖపట్నం, మేజర్ న్యూస్, మార్చి 05:

వ్యవస్థాపకుల కోసం నూతన వేదికను అందుబాటులోకి తీసుకువచ్చారు. సుజుకి మోటర్ కార్పొరేషన్ యొక్క అనుబంధ సంస్థ అయిన నెక్స్ట్ భారత్ వెంచర్స్, ది వై క్లబ్ అనే ఇంపాక్ట్ వ్యవస్థాపకుల కోసం వారి ద్వారా నిర్మించబడిన కమ్యూనిటీని ప్రారంభించినట్లు మీరే ప్రతినిధి తెలిపారు. ఈ కార్యక్రమం 13 ఉద్దేశ్య ఆధారిత స్టార్టప్‌లను ఒకచోట చేర్చిందని . ఇక్కడ 50 శాతం వ్యవస్థాపకులు మహిళలు. ఈ స్టార్టప్‌లను నెక్స్ట్ భారత్ యొక్క ఫ్లాగ్‌షిప్‌రెసిడెన్సీ ప్రోగ్రామ్ యొక్క మొదటి కోహోర్ట్ నుండి ఎంపిక చేయబడ్డారని . భారతదేశంలో ఇంపాక్ట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కోసం బలమైన పీర్-ఆధారిత పర్యావరణ వ్యవస్థను తీర్చిదిద్దటంలో ఇది ఒక ముఖ్యమైన అడుగన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, నెక్స్ట్ భారత్ వెంచర్స్ కోహోర్ట్ సభ్యుల పెట్టుబడి సంసిద్ధతను అంచనా వేస్తోందని, ఎంపిక చేసిన స్టార్టప్‌లకు వారి వృద్ధికి మద్దతు ఇవ్వడానికి, వారి ప్రభావాన్ని విస్తరింప చేయడానికి ఒక్కొక్క సంస్థకు రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్ల వరకు అదనపు నిధులను అందించాలని యోచిస్తోందన్నారు . మొదటి కోహోర్ట్ పూర్తిగా టైర్ 2 , టైర్ 3 ప్రాంతాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ఇంపాక్ట్ వ్యవస్థాపకులతో కూడి ఉంటుందని . గ్రామీణ జీవనోపాధిలో కీలకమైన అంతరాలను పరిష్కరించడానికి, స్థిరమైన వ్యవసాయం, సేంద్రీయ ఆహార ఉత్పత్తి, న్యాయమైన వాణిజ్య పద్ధతుల ద్వారా పరివర్తనను నడిపించడానికి వారు కట్టుబడి ఉన్నారన్నారు.

మిడ్ రేంజ్‌లో నథింగ్ ఫోన్ ఫోన్ ఆవిష్కరణ

విశాఖపట్నం, మేజర్ న్యూస్, 5 మార్చి :

మిడ్ రేంజ్ లైనప్‌లో అడ్వాన్స్‌డ్ ఫీచర్లతో ఫోన్ (3ఎ) సిరీస్‌ను నథింగ్ ఆవిష్కరించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రశంసలు పొందిన ఫోన్ (2ఎ) ఆధారంగా నిర్మించిన ఈ సరికొత్త శ్రేణిలో ఆప్టికల్ జూమ్‌తో అడ్వాన్స్‌డ్ ట్రిపుల్ కెమెరా, శక్తిమంతమైన స్నాప్‌డ్రాగన్ ప్రాసెసర్, ప్రకాశవంతమైన మరింత వేగంగా స్పందించే డిస్‌ప్లేతో పాటు నథింగ్ ఓస్ ఆవిష్కరణలైన ఎసెన్షియల్ స్పేస్ వంటివన్నీ కూడా రెండు ప్రత్యేకంగా తీర్చిదిద్దిన డిజైన్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. అధునాతన రూపం, అనుభూతి కలిగిన ఫోన్ 3(ఎ), ఫోన్ (3) ప్రో రెండూ కూడా అప్‌గ్రేడ్ చేసిన గ్లాస్ బ్యాక్ ప్యానెల్స్, అంతర్గత నిర్మాణంలో మెరుగైన సమరూపత, మెరుగైన విజువల్స్ వివరణ, ఎలిమెంట్స్‌తో కూడిన సంపూర్ణ ఫినిష్ కలిగి ఉన్నాయని . ఫోన్ (3ఎ) సిరీస్ మన్నికలో ఐపీ 64 రేటింగ్‌కు అప్‌గ్రేడ్ చేస్తుందని, అత్యంత ఆధునాతన కెమెరా సిస్టమ్‌ను ఫోన్ (3ఎ) సిరీస్ ద్వారా నథింగ్ పరిచయం చేస్తోందని ఫోన్ (3ఎ)లో అప్‌గ్రేడ్ చేసిన 50ఎంపీ ప్రధాన సెన్సర్, సోనీ అల్ట్రా-వైడ్ సెన్సర్‌తో పాటు మొదటిసారి ఆప్టికల్ జూమ్ కూడా ఉందన్నారు.

ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన

ఎంపీడీవో మోహన్ కుమార్

సారవకోట, మార్చి 5, (మేజర్ న్యూస్):

సార వా కోట మండలం తొగిరి గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ షెడ్డు నిర్మాణ పనులను నాడప్ గోతులను బుధవారం ఎంపీడీవో మోహన్ కుమార్ పరిశీలించారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల

- విద్యార్థుల ఇండ్లను నిశీ వేళ ఉపాధ్యాయులు సందర్శన

కోటబొమ్మాళి, మార్చి 5, మేజర్ న్యూస్:

ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండలం కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాత్రి వేళల్లో పాఠశాల పరిధి గ్రామాల్లెన కొత్తపల్లి, చరణ్ దాస్ పురం, జలారి, మదనాపురం, చిన్నసాన ప్రాంతాలలో గల పదవతరగతి విద్యార్థులు మరియు ఇతర తరగతులు చదువుతున్న విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడమే కాకుండా వారి సందేహాలను బుధవారం నివృత్తి చేసారు. ప్రస్తుతం గ్రాండ్ టెస్ట్ లకు సంబంధించి ఎక్కువ మార్కులు తీసుకురావడానికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి నాయకులు, గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ మాస్టర్, రాము మాస్టర్ మరియు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఐతమ్‌లో అట్టహాసంగా ప్రారంభమైన

జాతీయ స్థాయి గోకార్టింగ్ పోటీలు

టెక్కలి, మార్చి 5, మేజర్ న్యూస్

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా జాతీయ స్థాయి గోకార్టింగ్ సీజన్-2 పోటీలను బుదవారం హైదరాబాదుకు చెందిన డీప్ లూప్ టెక్నాలజీ సిఈఓ సూర్య ప్రకాష్ కుసుమంచి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యఅతిదిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఆటోమొబైల్ రంగంలో నూతన సాంకేతిక ఆవిష్కరణలు చేసిన వారందరికీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. కేవలం పోటీలకు పరిమితం కాకుండా ఆటోమొబైల్ ఆవిష్కరణలను ఉత్పత్తి వైపు తీసుకెళ్లి ఆటోమొబైల్ పరిశ్రమ స్థాపనకు కృషిచేస్తూ గొప్ప వాణిజ్య, వ్యాపార వర్తకులుగా ఎదిగి వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి పోటీలు నిర్వహించిన ఐతమ్కు తమిళనాడు, తెలంగాణా, ఒడిస్సాతో పాటు ఆంధ్రప్రదేశ్కు చెందిన సూదూర ప్రాంతాల నుండి విద్యార్థులు హాజరు కావడం అభినందనీయమన్నారు. ఐతమ్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వర రావులు మాట్లాడుతూ జాతీయ స్థాయి గోకార్టింగ్ పోటీలను ఐతమ్ యాజమాన్యం రెండవ సారి నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల ప్రతిభను సమాజం దృష్టికి తీసుకువెల్లడమే ప్రధాన ధ్యేయంగా విద్యార్థలను ప్రోత్సహిస్తూ పలు అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు వారు చెప్పారు. ఈ ప్రారంభోత్సవంలో గోకార్టింగ్ కన్వీనర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ 16 బృందాలు పాల్గొని వారి ప్రతిభను పరీక్షించుకోనున్నా రన్నారు. కో-కన్వీనర్లు డీన్ డాక్టర్ డి. శ్రీరాములు, ఈసిఈ హెచ్చుడి డాక్టర్ వి.అశోక్కుమార్, సిఎస్ ఈ హెచ్చుడి డాక్టర్ వై.రమేష్, ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘువీర్ దొంటి కురి టి, విద్యార్థి కన్వీనర్లు పి.ఉదయ్కుమార్, బి.సాయి సాకేత్లు, పలు రాష్ట్రాల నుండి వచ్చిన గోకార్టి ంగ్ పోటీదారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బజారుకు మోక్షం ఎప్పుడో...?

పూసపాటిరేగ, మార్చి 5, మేజర్ న్యూస్

మండలంలోని వాణిజ్య పంటల సాగులో ప్రథమ స్థానంలో నిలువగా తర్వాత స్థానం కూరగాయల పంటల సాగే రెండో స్థానంలో నిలుస్తోంది. అయితే మండలంలోని వాణిజ్య పంటలైన వరి, మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం రైతు కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలు వస్తున్నప్పటికీ కూరగాయల పంటల సాగులో మాత్రం రైతులు నష్టాలనే చెవి చూడాల్సి వస్తోంది. 34 రెవిన్యూ గ్రామాలలో రైతులు కూరగాయల సాగుపై ఆసక్తి చూపుతారు. అయితే పండిన పంటలను రైతులు అమ్ముకునేందుకు పెట్టుబడి పెట్టి కూరగాయలు పండిస్తున్న రైతులకు పెట్టుబడి సాగు ఖర్చులు కూడా రావటం లేదని రైతులు వాపోతున్నారు. ప్రధాన పంటలు పోను ప్రత్యేకంగా కూరగాయల సాగుకు కొంత భూమిని రైతులు కేటాయిస్తూ ఉంటారు. మరికొందరు రైతులు ఉద్యాన పంటలైన కొబ్బరి, అరటి పంటలలో కూడా అంతర్ పంటలుగా కూరగాయల సాగు చేస్తూ ఉంటారు. దీనితో పండిన పంటలను 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న రైతుల కూడా మండల కేంద్రమైన పూసపాటిరేగ కూరగాయల మార్కెట్ కు ప్రత్యేక ఆటోలతో పాటు ద్విచక్ర వాహనాల ద్వారా ప్రతిరోజు ఏర్పియాసులతో రైతులు తరలిస్తూ ఉంటారు. మండల కేంద్రమైన పూసపాటిరేగలో కూడా మార్కెట్ నిర్వహణ కూడా అనువైన స్థలం లేకపోవడం, పాత జాతీయ రహదారి పైనే క్రేవిక్రియలు సాగిస్తూ ఉంటారు. మార్కెట్లో ఉన్న స్థలం కూడా ఇరుకగా ఉండడం అత్యధిక మంది రైతులు కూరగాయలు తీసుకురావడం వలన స్థలాభావం తక్కువగా ఉండడంతో రైతులు గిట్టుబాటు ధరలకు అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే ఆధునిక చూసుకుని కొంతమంది దళారులు సిండికేట్ గా మారి రైతుల పండించిన ఉత్పత్తులను తక్కువ ధరలకే కొనుగోలు చేసుకుని దళారులు తిరిగి మారు వర్తకాలు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు రైతులు మాత్రం ఆరుగాలం శ్రమించి పెట్టుబడి పెట్టి పండించిన పంట ఉత్పత్తులను రవాణా ఖర్చులతో పాటు కూరగాయ పంటలు కూడా గిట్టుబాటు ధరలు లేక నష్టపోవాల్సి వస్తుందంటూ రైతులు మదన పడుతున్నారు. పూసపాటిరేగకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నప్పటికీ పాలకవర్గం గత 18 ఏళ్లగా రైతు బజార్లో ఏర్పాటు చేస్తామంటూ తీర్మానాలు చేయడమే తప్ప కార్యరూపం దాల్చలేదంటూ రైతుల నుంచే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతు బజార్ ను ఏర్పాటు చేసి ఉంటే వ్యవసాయ మార్కెట్ కమిటీకి కొంతమేర ఆదాయం రావడంతో పాటు కూరగాయల రైతులకు కూడా మద్దతు ధర లభించి ఉండేదని పంట సాగుదారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా చొరవ చూపి కూరగాయ పంటల సాగు దారులపై కరుణ చూపి కూరగాయల ఉత్పత్తుల సాగు మరింత పెరగాలంటే రైతులకు మరిన్ని సదుపాయాలను కల్పించి రైతు బజార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

మార్చి 10 న కలెక్టరేట్ వద్ద ఆటో కార్మికులు ధర్నా

లక్కవరపుకోట, మార్చి 5, మేజర్ న్యూస్

ఆటో కార్మికుల సమస్యల పరిస్కారం కోసం మార్చి 10వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సి ఐ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్ తెలిపారు బుధవారం ఎల్ కోట మండలం సంతపేట జంక్షన్ వద్ద జరిగిన కె సురేష్ ఆటో కార్మికులతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమములో ఆటో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అయన .పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా సంతపేట జంక్షన్ వద్ద ఉన్న శ్రీ దుర్గ మాంబఆటో స్టాండ్ ఆటో కార్మికులు సి ఐ టి యూ యూనియన్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి సురేష్ మరియు మద్దిల రమణ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ కె.సురేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిఐటియు ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నదిని . వారిని చైతన్యం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న. వారికి అండగా వారి అభివృద్ధికి తోడ్పడుతున్న సంగం సి ఐ టి యూ సంగం మాత్రమే అన్నారు .ఈరోజు ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడి శ్రమ వెనుక దేశ ప్రయోజనాలు దాగున్నాయి అని .పెట్రోలు,డీజిల్ వాడుతూ రవాణారంగం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆదాయం పెంచుతున్నామని . రవాణా సౌకర్యాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకురావడంలో చాలా కీలక పాత్ర పోషిస్తున్నాం.రోజు రోజుకి నిరుద్యోగం తీవ్రత అయితున్న కొద్ది బ్రతకడం కోసం ఆటోలు,క్యాబ్,లారీలు ఇతర వాహనాలలో కార్మికులు బ్రతుకుతున్నారు.వీరిని ఆదుకోవడానికి కేరళ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి అర్థికసహాయం చేయకపోగా అటువైపు ఆలోచించకుండా నష్టం చేసే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి అన్యాయం చేస్తున్నాయి అన్నారు .కేంద్ర ప్రభుత్వం 2019లో వాహన చట్టాన్ని తెస్తూ డ్రైవర్ మెడకు ఉరితాడు బిగించింది అని .ఇది అమలు చేసిన పిదప జైలు శిక్షలు,అపరాధ రుసుముల రూపంలో కార్మికుల్ని ఆర్థిక భారాలు వేసి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి అన్నారు కార్పొరేట్ కంపెనీలు రవాణా రంగంలో చొరబడి వారి వాహనాలలో రవాణా జరిగి ఇప్పటికే బతుకుతున్నా చిన్న చిన్న ట్రాన్స్పోర్ట్ లు కార్మికులందరూ తీవ్రంగా నష్టం చేసి ఇంటికి పంపించే ప్రక్రియకు దోహదం చేస్తుంది.ఆటోలకు పార్కింగ్ స్థలాలు,స్టాండ్లు ప్రభుత్వాలు చూపడం లేదు.పెట్రోల్,డీజిల్ భారాన్ని నిరంతరం పెంచుతున్నారు అని అదికారులు,పోలీసుల వేధింపులు అధికంగా ఉన్నాయని అన్నారు . ఇలాంటి పరిస్థితులలో ఐకమత్యంగా పోరాటం చేసి ఆటో కార్మికులు తమ హక్కులు కాపాడుకోవడం కోసం పోరాటాలు నిర్వహించడమే సరైన మార్గమని ఆయన అన్నారు .మోటర్ వాహన చట్టాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం ప్రకటించాలని, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమాన్ని అమలు చేయాలని,ర్షావానా రంగ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 10న చలో కలెక్టర్ ఆఫీసు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దానికి అన్ని స్టాండ్లు నుంచి కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గ మాంబ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రమణ యూనియన్ ట్రెజరరీ ఈశ్వరరావు సెక్రెటరీ అప్పారావు ఆటో యూనియన్ సభ్యులు రామారావు చిన్న వెంకటరావు చంద్రయ్య సంతోష్ చంద్రరావు మహేష్ రామ్ నాయుడు చిన్నప్పల నాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతుడు కుటుంబానికి న్యాయం చేయాలి

యాజమాన్యం తక్షణమే రూ. 20లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

కార్మికులకు సంక్షేమానికి పీఎఫ్, ఈఎస్ఐ కట్టకపోయినా

పట్టించుకోని ప్రభుత్వం

సీఐటీయు జిల్లా వర్కర్సు యూనియన్ కన్వినర్ ఈశ్వరరావు

కోటబొమ్మాళి, మార్చి 5, మేజర్ న్యూస్:

మండలం చిన్నబమ్మిడి గ్రామ పంచాయతీ పరిదిలో గల శ్రీవెంకటేశ్వర మోడ్రాన్ రైస్‌మిల్లులో మంగళవారం జరిగిన ప్రమాధంలో మృతి చెందిన గొండు రాజారావు కుటుంబానికి యాజమాన్యం తక్షణమే రూ. 20లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిఐటీయు జిల్లా వర్కర్సు యూనియన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 34 సంవత్సరాలు యువకుడ్కెన రాజారావు రైస్‌మిల్లు ప్రమాధంలో మరణించటం జరిగిందని, ఆయనకు రావాల్సిన ఇన్సురెన్సు, ఇతరితర ప్రభుత్వ పథకాలు వర్తింపుచేయాలని ఆయన పేర్కొన్నారు. మిల్లులో ఇలాంటి ప్రమాధాలు జరుగుతున్న ప్రభుత్వం కానీ, యాజమాన్యాలు కానీ పట్టించుకున్న పరిస్థితులు లేవని, కార్మికులకు ప్రమాధభీమా సౌకర్యం కల్పించటం లేదని, అలాగే పీఎఫ్, ఈఎస్ఐ కట్టడం లేదని, ప్రభుత్వం కూడా కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, ప్రభుత్వం కూడా తమ వాటాని చెల్లించి కార్మికులను ఆదుకోవాలని, ఇలాంటి ప్రమాధాలు జరిగినప్పుడు ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పథకాలు అందక ఆందోళనలో విద్యార్థులు

పిల్లలు, వారి తల్లిదండ్రులను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోంది.. మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి, పాతపట్నం నియోజకవర్గం

పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 5:

కూటమి ప్రభుత్వం కార్పొరేట్ విద్యకు అందలం ఎక్కించి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ఆలోచన లేదన్నారు. ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలు అని చెప్పి, సంపద సృష్టిస్తానని ప్రచారం చేసి వాటిపై కనీసం నోరు కూడా మెదపడం లేదన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతుల కోసం దీక్ష చేశామని, పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ధర్నాలు చేశామని, ఇప్పుడు విద్యార్థుల కోసం చంద్రబాబు సర్కారుపై మరో నిరసన గళాన్ని విప్పేందుకు సిద్ధమైనట్లు చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు తక్షణమే విడుదల చేయాలన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాయని తెలిపారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలో ఆపేసి పనులకు వెళ్లే దుస్థితి వచ్చిందని, ప్రభుత్వం తక్షణమే తన వైఖరి మార్చుకొని విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

తల్లికి వందనం కాదని.. ఆ పథకం పిల్లలు, తల్లులకు పంగనామం అన్నట్లుగా ఉందని దుయ్యబట్టారు. అధికారంలోకి రాగానే అందరికీ రూ. 15 వేల చొప్పున ఎందరు పిల్లలు ఉంటే.. అంత మందికి ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించి ఇప్పటి వరకు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కళాశాల ఫీజు, హాస్టల్, మెస్ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉండి ఉంటే.. సక్రమంగా అమ్మఒడి అందేదని, ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యా దీవెనలకు డబ్బులు నేరుగా తల్లుల ఖాతాలలో వేసే వారంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బాహాటంగానే చెప్పుకుంటున్నారన్నారు. జగనన్న పాలనలో విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారన్నారు. జగనన్న అమ్మఒడి, జగనన్న వసతిదీవెన, జగనన్న విద్యాదీవెన ద్వారా వందల కోట్ల రూపాయలు విద్యార్థుల సంక్షేమం కోసం వ్యయం చేయడం జరిగిందన్నారు. పేద పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యతోనే పేదరికం నిర్మూలన అవుతుందని ముందుచూపుతో తల్లిదండ్రులపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా 'అమ్మ ఒడి' పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే కాకుండా ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారన్నారు.

విద్యా, వసతి దీవెన అందించారన్నారు. ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలవుతున్నా సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ పథకం అమలు చేయకుండా ఎగనామం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్ఈ రద్దు చేశారన్నారు. ఇంగ్లిష్ మీడియం తొలగించేందుకు కుట్ర పన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని పథకాల రద్దుతో పేద పిల్లల నాణ్యమైన విద్యకు గండికొడుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకువెళ్తున్నారని పేర్కొన్నారు. మీ పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలనుకుంటారు కానీ, గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లిషు మీడియంను వ్యతిరేకిస్తూ కోర్టులకు వెళ్లి అడ్డుకున్న తీరును ఇప్పటికీ ప్రజలు మరచిపోలేరని వారిని ఉద్దేశించి అన్నారు. మద్యం సిండికేట్పై ఉన్న ధ్యాస విద్యార్థుల భవిష్యత్తుపై లేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దారుణాలను గమనిస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

పాతపట్నం ప్రెస్ క్లబ్ సభ్యుడు గుడిమెట్ల శ్రీనివాసరావుకి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పదవి పట్ల హర్షం

పాతపట్నం, మేజర్ న్యూస్, మార్చ్ 5:

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుని గా ఏకగ్రీవంగా ఎన్నికైన పాతపట్నం ప్రెస్స్ క్లబ్ సభ్యుడు గుడిమెట్ల శ్రీనివాసరావు కి టెక్కలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఐజేయు కార్యవర్గ సభ్యులు సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు,ఎన్. ఈశ్వరావు సనపల రమేష్, విశాలాంధ్ర ఉత్తరాంధ్ర మేనేజర్ ఎస్.నరసింహులుతాడితరులు పాల్గొన్నారు, పాతపట్నం జర్నలిస్టుకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుని గా పదవి ఇవ్వడం తో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు పాతపట్నం మండల శాఖ అధ్యక్షులు పొలకి వెంకరమణ,మండల జర్నలిస్టు సభ్యులు. హర్షం వ్యక్తం చేశారు.

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మంజూరు చేయండి : ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 5:

నియోజవర్గ సమస్యలపై అసెంబ్లీలో మరోసారి గళం విప్పిన ఎమ్మెల్యే..రాష్ట్రంలోనే పాతపట్నం నియోజకవర్గం భౌగోళికంగానూ, అభివృద్ధిలోనూ అత్యంత వెనుకబాటుకు గురికావడం తోపాటు ఇక్కడ సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం, వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం కావడంతో అత్యవసర పరిస్థితుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే స్థోమత ప్రజలకు లేదు కనుక తమ ద్వారా సంబంధిత మంత్రి కి మా నియోజకవర్గంలో అన్ని సదుపాయాలతో కూడిన వంద పడకల గల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మంజూరు చేయాలని స్పీకర్ ని కోరిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

ఇంటర్ పరీక్షలు జరుగు తీరు పరిశీలించిన ఆర్డీవో

తెర్లాం, మార్చి 5, మేజర్న్యూస్

పెరు మాలి ఆదర్శ పాఠశాలలో జరుగు ఇంటర్ పరీక్షలు జరుగు తీరు ను బొబ్బిలి ఆర్డీవో మోహనరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాల గురించి సంభదిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంతం గా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మాస్ కాపీయింగ్ జరగ కుండా పరీక్షలు చాలా పక్డ్బందింగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి దూరంగా విద్యార్థుల తలితండ్రులు గానీ బంధువులు స్నేహితులు ఉండకుండా చూసుకోవాలి అని పోలీసులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట తహశీల్దార్ జి. హేమంత్ కుమార్ పరీక్షలు నిర్వహణ అధికారి ఇన్వజిలే టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క రోజు పర్యటన నిమిత్తం బుధవారం రాత్రి విశాఖ చేరుకున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విశాఖ ఎయిర్‌పోర్టులో పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంకబ్రత భాగ్చి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు తదితరులు. (మేజర్న్యూస్-విశాఖపట్నం)

జాతీయ సమైక్యరాశిపరంలో ఏయూ విద్యార్థుల ప్రతిభ

అభినందించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్

విశాఖపట్నం, మార్చి 5, మేజర్న్యూస్

కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భువనేశ్వర్ లోని ఎస్.ఓ.ఏ. యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎనిమిది మంది వాలంటీర్లు, ఒక ప్రోగ్రాం అధికారి పాల్గొన్నారు. శిబిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో 11 రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వాలంటీర్ల బృందానికి బృంద నృత్యంలో ప్రథమ బహుమతి లభించింది. అదేవిధంగా డిబేట్ పోటీలో వై. సాయి ప్రణతి మొదటి బహుమతిని, వ్యాస రచనలో కె. లక్ష్మీ ప్రసన్న రెండో బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఏయు వైస్ చాన్సులర్ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న జాతీయ సేవా పథకం వాలంటీర్లను, పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలలో పాల్గొని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంపొందించే దిశగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి జి.గౌరీ శంకర్రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరినాథ్ పాల్గొన్నారు.

ఏయూ వీసీని అభినందించిన జి.నాగేశ్వరరావు

విశాఖపట్నం, మార్చి 5, మేజర్న్యూస్

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకుల పతిగా నియమితులైన ఆచార్య జి.పి. రాజశేఖర్‌ను ఏయు మాజీ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు, ఐఐపీఈ పూర్వ సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్‌లు అభినందిందారు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయిలో పేరుగాంచిన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.

సరిగమ ప్రదీప్ హెల్పింగ్ హాండ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

పాతపట్నం, మార్చి 5, మేజర్న్యూస్

ఇటీవల హైదరాబాద్ లో ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి జారీ పడి ప్రమాదానికి గురైన పాతపట్నం మండలం ఛంగుడి గ్రామానికి చెందిన ఎన్.దుర్గాప్రసాద్ వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి పాతపట్నం హెల్పింగ్ హెండ్స్ అధినేత వైసీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, మాజీ ఎంపీటీసీ జోగారావు, పెద్దింటి సంజీవరావు నరసింహనగర్ యూత్ సభ్యులు దాతల నుంచి సేకరించిన 31.000 రూపాయలను ప్రమాదానికి గురైన దుర్గాప్రసాద్ తండ్రి మురళికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పైల బోగిరాజు, పెద్దింటి నగేష్, సిరిపురం శంకర్, వై. కృష్ణరావు, అంపోలు రమేష్, కిరణ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సరుకు రవాణా మార్షలింగ్ యార్డ్‌లో రైల్వే డీఆర్ఎం తనిఖీలు

విశాఖపట్నం, మార్చి 5, మేజర్న్యూస్

వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) లలిత్ బోహ్రా బుధవారం వాల్తేరు డివిజన్‌లో సరుకు రవాణాకు ముఖ్యమైన హబ్ అయిన మార్షలింగ్ యార్డ్‌ను తనిఖీ చేశారు. తన సందర్శన సమయంలో, అతను రిసెప్షన్ యార్డ్, డిస్పాచ్ యార్డ్ మరియు ఒరే ఎక్స్ఛేంజ్ యార్డ్‌తో సహా యార్డ్‌లోని అనేక ముఖ్యమైన అంశాలను సమీక్షించారు, ఇవన్నీ వస్తువుల సజావుగా, సమర్థవంతంగా తరలించడంలో సమగ్ర పాత్ర పోషిస్తాయి. సీనియర్ రైల్వే అధికారులతో కలిసి లలిత్ బోహ్రా రిసెప్షన్ యార్డ్ నుండి తనిఖీని ప్రారంభించారు. తర్వాత డిస్పాచ్ యార్డ్, ఓర్ ఎక్స్ఛేంజ్ యార్డును సందర్శించారు. ఈ యార్డులు మార్షలింగ్ యార్డ్‌కు కేంద్రంగా ఉన్నాయి, ఇది ఈ ప్రాంతంలోని సరుకు రవాణా నెట్‌వర్క్‌కు గుండెకాయ. ఆపరేషనల్ సిస్టమ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు భద్రతా చర్యలు అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించడంపై డిఆర్ఎం దృష్టి సారించారు. యార్డు తనిఖీల అనంతరం డీఆర్ఎం లలిత్ బోహ్రా రిసెప్షన్ అండ్ డిస్పాచ్ యార్డ్‌లోని ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ క్యాబిన్‌ను తనిఖీ చేయడానికి, రైళ్లు, వస్తువుల కదలికను సమర్థవంతంగా, సురక్షితంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఓడరేవు వైపుకు సంబంధించిన ట్రాఫిక్ కార్యకలాపాలను సమీక్షించడానికి వెళ్లారు. తన తనిఖీ సమయంలో డిఆర్ఎం మార్షలింగ్ యార్డ్‌లోని వివిధ పాయింట్లలో పనిచేస్తున్న సిబ్బందితో సంభాషించారు. వారి పని నైపుణ్యాలు, సవాళ్లపై ప్రత్యక్షంగా అభిప్రాయాన్ని పొందడానికి సిబ్బందితో నిమగ్నమై, రోజువారీ కార్యకలాపాలపై విలువైన అభిప్రాయాన్ని సేకరించారు.